Edit with WPS Office

# Lies Concerning the History of the Soviet Union

# సోవియట్ యూనియన్ చరిత్రకు సంబంధించిన !అసత్యాలు

మేరియో సౌశా
(By Mario Sousa)
స్వీడన్ మార్క్సిస్టు – లెనినిష్టు రివల్యూషనరీ కమ్యూనిష్టు పార్టీ [KPML(r)] సభ్యుడు.
అనువాదం: యార్లగడ్డ వెంకట రావు

## హిట్లర్ నుండి హెర్స్ట , కాంక్వెస్ట్ నుండి సోల్జెనిత్సిన్ వరకు

సోవియట్ యూనియన్ యొక్క కార్మిక శిబిరాల్లో ఖైదు చేయబడి మరియు స్టాలిన్ సమయంలో ఆకలి ఫలితంగా మరణించిన లక్షలాది మంది పౌరులని చెప్పబడుతున్న వారి చరిత్ర.

మనం నివసిస్తున్న ఈ ప్రపంచంలో, సోవియట్ యూనియన్ లో గులగ్ శ్రామిక శిబిరాలలో జరిగాయని చెప్పబడుతున్న భయానక చావులు, హత్యల కథలను వినకుండా ఎవరు తప్పించుకోగలరు? స్టాలిన్ కాలంలోని సోవియట్ యూనియన్ లో లక్షలాది మంది ఆకలి చావులకు గురి చేయబడ్డారనీ, లక్షలాది మంది ప్రత్యర్థులు (వ్యతిరేకులు) కాల్చి చంపబడ్డారని చెప్పబడుతున్న కథలను వినకుండా ఎవరు తప్పించుకోగలరు? పెట్టుబడిదారీ ప్రపంచంలో పుస్తకాలలోనూ, వార్తా పత్రికలలోనూ, రేడియో, టెలివిజన్లలోనూ, చలన చిత్రాలలోనూ మరలా మరలా చెప్పబడ్డాయి. గత 50 సంవత్సరాలుగా లక్షలాది మంది సోషలిజం బాధితులని చెబుతున్న వారి కల్పిత సంఖ్యలు హద్దూ పద్దూ లేకుండా పెరుగుతూ పోయాయి.

కాని ఎక్కడినుండి ఈ కధలూ, సంఖ్యలూ వస్తున్నాయి? వీటి వెనుక ఉన్న దెవరు?

మరియు మరొక ప్రశ్న: ఈ కధలలో ఉన్న వాస్తవమెంత? గతంలో రహస్య పత్రాలుగా వుండి 1989లో గోర్బచేవ్ చే చరిత్ర పరిశోధకుల కొరకు బహిరంగపరచబడిన సోవియట్ పురాతన పత్రాలలో ఏ సమాచారం దాగి ఉన్నది? ఒక మారు సోవియట్ పురాతన పత్రాలను బహిరంగం చేస్తే, స్టాలిన్ హయాంలోని సోవియట్ యూనియన్లో లక్షలాది మంది చనిపోయారని తాము చెబుతున్నదంతా నిరూపితమౌతుందని ఈ కల్పిత గాధల సృష్టికర్తలు ప్రతినిత్యం చెబుతూ వచ్చారు. అదే జరిగిందా? వారు చెప్పిన కల్పిత గాధలు నిరూపించ బడ్డాయా?

స్టాలిన్ కాలపు సోవియట్ యూనియన్లో, నిర్బంధ శ్రామిక శిబిరాలలోనూ, ఆకలితోనూ లక్షలాది మంది ప్రజలు చనిపోయారనే ఈ కట్టు కధలు ఎక్కడినుండి పుట్టుకు వచ్చాయో, వీటి వెనుక ఎవరున్నారో ఈ దిగువనిచ్చిన వ్యాసం తేటతెల్లం జేస్తుంది.

ప్రస్తుత ఈ వ్యాసకర్త, సోవియట్ యూనియన్ పురాతన పత్రాల భాండాగారం లోని పత్రాలపై జరిగిన పరిశోధనల నివేదికలను అధ్యయనం చేసిన తరువాత, ఖైదీల వాస్తవ సంఖ్యలు, వారు వాస్తవంగా జైలులో గడిపిన సంవత్సరాలు, జిల్లాలో చనిపోయిన

Edit with WPS Office

వారి వాస్తవ సంఖ్యలు, స్టాలిన్ హయాంలో సోవియట్ యూనియన్ లో ఎంతమందికి మరణశిక్ష విధించబడింది వంటి వాటిని స్పష్టమైన సమాచార రూపంలో ఇవ్వగలుగుతున్నాడు. వాస్తవం చెప్పబడిన మిధ్యా కధలకు భిన్నంగా ఉంది.

హిట్లర్ నుండి హీర్స్ట వరకూ, కాంక్వెస్ట్ నుండి సోల్జెనిత్సిన్ వరకు చారిత్రిక సంబంధం(గొలుసు) కొనసాగింది. రాబోయే దశాబ్దాల పాటు ప్రపంచ చరిత్రపై తన ప్రభావాన్ని చూపిన రాజకీయ మార్పు 1933 లో జర్మనీలో జరిగింది. జనవరి 30 న హిట్లర్ ప్రధాని అయ్యాడు. హింస మరియు చట్టమంటే లెక్కలేనితనం రూపుదిద్దుకున్న కొత్త తరహా ప్రభుత్వం ప్రారంభమైంది. అధికారం మీద తమ పట్టును బిగించడానికి,వారికందుబాటులో ఉన్న అన్నిరకాల ప్రచారసాధనాలనూ వినియోగించి విజయం సాధించడానికి నాజీలు మార్చి 5 వ తేదీన తాజా ఎన్నికలకు పిలుపిచ్చారు. ఎన్నికలకు ఒక వారం ముందు ఫిబ్రవరి 27న నాజీలు పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టి, అందుకు బాధ్యులని కమ్యూనిష్టులను నిందించారు. దానిని వెన్నంటివచ్చిన ఎన్నికలలో నాజీలు 17.3 మిలియన్ల (ఒక కోటి డెబ్బై మూడు లక్షల) నమోదైన వోట్లలో దాదాపు 48% వోట్లు, 288 సీట్లు వచ్చాయి. [నవంబరులో 11.7 మిలియన్ల వోట్లు (ఒక కోటి 17 లక్షల వోట్లు), 196 సీట్లు వచ్చాయి.]. ఒకమారు కమ్యూనిస్ట్ పార్టీని నిషేధించిన తరువాత, నాజీలు సోషల్ డెమొక్రాట్లు మరియు ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని హింసించడం ప్రారంభించారు, మరియు మొదటి నిర్బంధ శిబిరాలన్నిటినీ వామపక్ష స్త్రీ ,పురుషులతో నింపడం ప్రారంభమైంది. అదేసమయంలో, పార్లమెంటులో హిట్లర్ యొక్క అధికారం మితవాదుల సహాయంతో పెరగడం కొనసాగింది. మార్చి 24 న, పార్లమెంటును సంప్రదించకుండా 4 సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించడానికి అతనికి పూర్తి అధికారం ఇచ్చిన ఒక చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించేటట్లు హిట్లర్ చేశాడు. వీరిలో కమ్యూనిష్టులను మరియు సోషల్-డెమోక్రాట్లనూ కాన్సంట్రేషన్ శిబిరాలలో నిర్బంధించబడ్డ తరువాత మొట్టమొదటగా కాన్సంట్రేషన్ శిబిరాలలోకి నెట్టబడుతున్న యూదుల బహిరంగ ప్రక్షాళన అప్పటినుండి మొదలైంది. జర్మనీ ఆయుధీకరణ మరియు సైనికీకరణలపై పరిమితులను విధించిన 1918 అంతర్జాతీయ ఒప్పందాలను త్యజించడంతో, హిట్లర్ తన సంపూర్ణ అధికారం కోసం తన ప్రయత్నాన్ని ముందుకు సాగించాడు.జర్మనీ యొక్క పునరాయుధీకరణ చాలా వేగంగా జరిగింది. ఇదీ సోవియట్ యూనియన్లో చనిపోయినవారి గురించి కట్టుకథలను కలబోయటం ప్రారంభమైనప్పుడు అంతర్జాతీయ రాజకీయ రంగస్థలంలో ఉన్నపరిస్థితి.

## జర్మన్ అంతర్భాగంగా యుక్రెయిన్

ప్రోపగాండా(ప్రచార) మంత్రి , జర్మనీ ప్రజలలో నాజీ కలలను జొప్పించడానికి బాధ్యుడూ అయిన జర్మనీ నాయకత్వం లోని గోబెల్స్ హిట్లర్ వైపున ఉన్నాడు. ఈ నాజీల కల, గ్రేటర్ జర్మనీలో నివసిస్తున్న జాతిపరంగా స్వచ్ఛమైన ప్రజల కొరకు విశాలమైన నివాసయోగ్య ప్రాంతం(lebensraum) కలిగిన దేశం అనే కల. ఈ నివాసయోగ్యమైన విశాల భూభాగంలో ఒకభాగం, జర్మనీకి తూర్పు వైపున ఉన్న, జర్మనీకన్నా విశాలమైన, జర్మనీ దేశంలో కలిపివేసుకొనడానికి ఇంకా జయించవలసి ఉన్నది. ఈ యుక్రెయిన్ ను 1925లోనే తన మీన్కాంఫ్స్ లో జర్మనీ జీవనయోగ్యమైన ప్రదేశంలో ముఖ్యమైన భాగంగా పేర్కొన్నాడు. వాటిని సరైన విధంగా ఉపయోగించుకోవడానికి వీలుగా ఉక్రెయిన్ మరి ఇతర తూర్పు యూరపు దేశాలు జర్మనీకి అవసరం. నాజీల ప్రచారం ప్రకారం నాజీ ఖడ్గం ఈ భూభాగాన్ని జర్మను జాతి కోసం విముక్తి చేస్తుంది. జర్మను సాంకేతికత, జర్మను సంస్థలు ఉక్రెయిన్ ను జర్మనీ కొరకు

Edit with WPS Office

తరుణ ధాన్యాల ఉత్పత్తి కేంద్రంగా మారుస్తాయి. ఇందుకు తక్కువ జాతివాళ్ళయిన ఉక్రెయిన్ ప్రజల నుండి దానిని జర్మనులు విముక్తిచెయ్యాలి, జర్మను ఆర్థిక వ్యవస్థకు అవసరమైన విధంగా జర్మనుల ఇండ్ల లోనూ, ఫాక్టరీలలోనూ, పొలాల్లోనూ ఎక్కడ అవసరమైతే అక్కడ జర్మను ప్రచారం ప్రకారం వారిని బానిసలుగా వాడుకోవాలి.

ఉక్రెయిన్ మరి ఇతర సోవియట్ యూనియన్ భూభాగాలను ఆక్రమించాలంటే సోవియట్ యూనియన్ తో యుద్ధం చెయ్యవలసి యుంటుంది, ఈ యుద్ధానికి చాలా ముందుగానే సంసిద్ధులం కావాలి. ఈ దిశగా నాజీల ప్రచార శాఖా మంత్రిత్వ శాఖ గోబెల్స్ నాయకత్వంలో ఉక్రెయిన్ లో బోల్షివిక్కులు మారణహోమం చేసారనే దాని చుట్టూ ప్రచారం ప్రారంభించింది. సోషలిస్టు విధానాన్ని ఆమోదించే విధంగా ప్రజలను లొంగ దీసుకోడానికి భయంకర కరువు విపత్తు కాలాన్ని స్టాలిన్ ఇచ్ఛాపూర్వకంగా సృష్టించాడని ప్రచారం చేసారు. జర్మను సైన్యాలు ఉక్రెయిన్ ను విముక్తి చెయ్యడానికి అనువుగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడమే నాజీల ఈ ప్రచార ఉద్దేశ్యం. జర్మనులు విశ్వప్రయత్నం చేసినప్పటికీ, కొంత జర్మను ప్రచార సామాగ్రిని ఆంగ్ల ప్రచార మాధ్యమంలో ప్రచురించినప్పటికీ మారణ హోమం చేసారనే దాని చుట్టూ అల్లిన జర్మనుల ప్రచారం ప్రపంచ స్థాయిలో ప్రాచుర్యాన్ని పొందలేకపోయింది. సోవియట్ యూనియన్ పై రూమర్లను (గాలి వార్తలను) ప్రచారం చేయడానికి హిట్లర్, గోబెల్స్ లకు సహాయం అవసరమనేది స్పష్టమయ్యింది. ఆ సహాయాన్ని అమెరికాలో వారు కనుగొన్నారు.

## విలమన్ హెర్స్ట్ - హిట్లర్ మిత్రుడు.

సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా మానసిక యుద్ధంలో నాజీలకు సహాయపడటానికి శత కోటీశ్వరుడు విలమన్ రాండోల్ఫ్ హెర్స్ట్ ముందుకువచ్చాడు. పచ్చ మీడియా అంటే సంచలన వార్తా పత్రికగా ప్రశస్తిగాంచిన ప్రముఖ అమెరికా వార్తా పత్రిక యజమానిగా పితామహుడిగా హెర్స్ట్ అందరికీ బాగా తెలిసిన వాడు. స్వయంగా కోటీశ్వరుడు గనుల పారిశ్రామిక వేత్త, సెనెటర్, పత్రికాధిపతి అయిన తన తండ్రి జార్జి హెర్స్ట్ ' శాన్ ఫ్రాన్సిస్కో డెయిలీ ఎగ్జామినర్' పత్రికకు బాధ్యునిగా నియమించినప్పుడు విలయం హెర్స్ట్ పత్రికా సంపాదకునిగా 1885లో తన వృత్తిని ప్రారంభించాడు.

ఉత్తర అమెరికా ప్రజల జీవితాలను, ఆలోచనలను ప్రగాఢంగా ప్రభావితం చేసిన సామ్రాజ్యానికి, హెర్స్ట్ యొక్క పత్రికా సామ్రాజ్యానికి ప్రారంభం కూడా ఇదే. తన తండ్రి చనిపోయిన తరువాత విలియం హెర్స్ట్ తనకు వారసత్వంగా వచ్చిన గనుల పరిశ్రమ షేర్లను అమ్మి వాటిని పత్రికా రంగంలో పెట్టుబడులుగా పెట్టడం ప్రారంభించాడు. అతను మొదట సాంప్రదాయక వార్తా పత్రిక 'న్యూ యార్క్ మార్నింగ్ జర్నల్' కొని దానిని ఏ విలువలూ లేని సంచలనాత్మక పత్రికగా మార్చాడు. ఎంత మూల్యమైనా చెల్లించి తన కథనాలను కొన్నాడు. ప్రచురించడానికి దారుణాలు లేదా నేరాలు లేనప్పుడు అటువంటి కథనాల సృష్టికి తన విలేఖరులనూ, ఫొటోగ్రాఫర్లనూ, అది ప్రోత్సహించింది. వాస్తవానికి పచ్చ పత్రికల లక్షణమే ఇది, అబద్ధాలను, తయారు చేసిన దారుణాలను నిజాలుగా ప్రచురించడమే వాటి ప్రవృత్తి.

హెర్స్ట్ అబద్ధాలు అతనిని పత్రికా ప్రపంచంలో ప్రముఖునిగానూ, కోటీశ్వరునుగానూ చేసాయి. అతని సంపద అంచనా 200 మిలియన్ల డాలర్లతో 1935లో

Edit with WPS Office

ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో అతను ఒకడు. మార్నింగ్ జర్నల్ ను కొన్న తరువాత, అమెరికా అంతటా దిన, వార పత్రికలను కొనడం, స్థాపించడం హెర్స్ట్ కొనసాగించాడు. 1940లలో 25 దినపత్రికలనూ, 24 వార పత్రికలనూ, 12 రేడియో స్టేషన్ల నూ , రెండు ప్రపంచ వార్తా సంస్థలనూ , ఒక సినీ పరిశ్రమకు వ్యాపారమందించే కాస్మోపాలిటన్  కంపెనీని, అనేక ఇతర సంస్థలను హెర్స్ట్ కలిగి ఉన్నాడు. అమెరికా యొక్క ప్రారంభ TV స్టేషన్లలో ఒకటి అయిన బాల్టిమోర్ లోని BWAL-TV స్టేషన్ ను 1948లో హెర్స్ట్ కొన్నాడు. హెర్స్ట్ వార్తా పత్రికలు కోటీ  ముప్పై లక్షల ప్రతులు అమ్ముడుపోతూ దాదాపు నాలుగు కోట్ల పాఠకులను కలిగి ఉన్నాయి. దాదాపు అమెరికా వయోజన జనాభాలోని మూడవ వంతు పైగా హెర్స్ట్ యొక్క దినపత్రికలను ప్రతి దినం చదువుతున్నారు. అంతే కాక హెర్స్ట్ వార్తా సంస్థ ద్వారా, సినిమాల ద్వారా, ప్రపంచ మంతటా అనువదించి ప్రచురిస్తున్న వార్తా పత్రికల ద్వారా ప్రపంచం సమాచారాన్ని పొందుతున్నదని ఇంకా కోట్లాదిమంది భావిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ యూనియన్ తో కలిసి పాల్గొనటాన్ని వ్యతిరేకించడం నుండి 1950లలో కమ్యునిస్టులను వేటాడి తుదముట్టించే మేకార్థైట్ విధానానికి మద్దతు ఇవ్వడం వరకూ గత అనేక సంవత్సరాలుగా అమెరికా రాజకీయాలను, నిజానికి ప్రపంచ రాజకీయాలను హెర్స్ట్ ఎంతగా ప్రభావితం చేస్తున్నాడో పైన పేర్కొన్న సంఖ్యా వివరాలు తెలియ జేస్తున్నాయి.

విలియం హెర్స్ట్ దృక్పధం తీవ్ర మితవాద, జాతీయ వాద, కమ్యూనిస్టు వ్యతిరేక దృక్పధం. అతని రాజకీయాలు తీవ్ర మితవాద రాజకీయాలు. 1934లో అతను జర్మనీ సందర్శించాడు, ఆ సందర్భంలో హిట్లర్ అతనిని స్నేహితునిగానూ, అతిధిగానూ స్వీకరించాడు. ఈ సందర్శన తరువాత  హెర్స్ట్ పత్రికలు మరింత తిరోగమన వాదంతో ఎల్లప్పుడూ సోషలిజానికి వ్యతిరేకంగానూ, సోవియట్ యూనియన్ కు  వ్యతిరేకంగానూ ప్రత్యేకించి స్టాలిన్ కు వ్యతిరేకంగానూ వార్తాకధనాలనూ , వ్యాసాలనూ  ప్రచురించాయి. హిట్లర్ యొక్క అత్యంత సన్నిహిత సహచరుడైన గోరింగ్ యొక్క అనేక వ్యాసాలను ప్రచురించడం ద్వారా బహిరంగ నాజీ ప్రచార ప్రయోజనాల కొరకు తన వార్తాపత్రికలను ఉపయోగించడానికి కూడా హెర్స్ట్ ప్రయత్నించాడు. చాలా మంది పాఠకుల నిరసనలు అటువంటి వార్తాకధనాలను, వ్యాసాలను ప్రచురించకుండా, ప్రచారంలో (చలామణిలో) పెట్టకుండా అతనిపై వత్తిడి తెచ్చాయి.

అతను హిట్లర్ ను   సందర్శించిన తరువాత, హెర్స్ట్ యొక్క సంచలనాత్మక వార్తాపత్రికలు సోవియట్ యూనియన్లో జరుగుతున్న హత్యలు, మారణహోమాలు, బానిసత్వం, నాయకుల విలాస జీవితం, ప్రజల ఆకలి చావులు వంటి ఘోరమైన ఘటనలను గురించిన వార్తా కధనాలతో నిండి పోయాయి. ఇవన్నీ కూడా ప్రతిరోజూ పెద్ద (ప్రాధాన్యత గల)వార్తలుగా వచ్చాయి. నాజీల రాజకీయ పోలీసు విభాగమైన గెస్టపో నుండి వీటికి కావలసిన సమాచారం అందేది. సోవియట్ యూనియన్ పై వ్యంగ్య చిత్రాలు, చేతిలో బాకుపట్టుకున్న హంతకునిగా స్టాలిన్ ను చిత్రిస్తున్న తప్పుడు చిత్రాలు పత్రికల మొదటి పేజీలో వచ్చేవి.  ఈ వార్తా కధనాలను ప్రతి రోజూ అమెరికా లోని నాలుగు కోట్లమంది, ఇంకా ప్రపంచవ్యాపితంగా అనేక కోట్ల మంది చదువుతున్నారు అనే విషయం మనం మరచిపోరాదు!

Edit with WPS Office

# ఉక్రెయిన్ లోని కరువుకు సంబంధించిన కల్పిత గాధ

ఉక్రెయిన్ లోని కరువు కారణంగా కోట్లాదిమంది ప్రజలు చనిపోయారు అనే కధనం చుట్టూ అల్లిన సోవియట్ వ్యతిరేక ప్రచారం హెర్స్ట్ యొక్క మొదటి ప్రచారాల్లో ఒకటి. 'సోవియట్ యూనియన్ లో 60లక్షల మంది ప్రజలు ఆకలి బాధతో చనిపోయారు' అనే మొదటి పేజీ పతాక శీర్షికతో కధనాన్ని 1935 ఫిబ్రవరి 8న 'చికాగో అమెరికన్' లో ప్రచురించడంతో ఈ ప్రచారం ప్రారంభమయ్యింది.నాజీ జర్మనీ అందించిన సమాచారాన్ని ఉపయోగించి బోల్షివిక్కులు ఉద్దేశపూర్వకంగా ఉక్రెఇన్ లో కోట్లాదిమందిని ఆకలి చావులకు గురిచేశారనే, మారణహోమానికి గురిచేశారనే కల్పిత గాధలను నాజీల సానుభూతిపరుడు,పత్రికల గుత్తాధిపతీ అయిన విలియం హెర్స్ట్ తన పత్రికలలో ప్రచురించడం ప్రారంభించాడు. ఈ విషయంలో నిజం దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది. వాస్తవానికి 1930ల ప్రారంభంలో సోవియట్ యూనియన్ లో జరిగింది ఏమిటంటే సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు కొరకు సమిష్టి వ్యవసాయీకరణకై భూమిలేని నిరుపేద రైతాంగం ధనిక రైతులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పెద్ద వర్గపోరాటం చోటుచేసుకుంది.

ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ 12కోట్ల మంది పేద రైతులు పాల్గొన్న గొప్ప వర్గ పోరాటం సహజంగానే కొన్ని ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తులలో అస్థిరతకు, ఆహార ధాన్యాల కొరతకు కచ్చితంగానే దారితీసింది. ఆహారం లేక పోవడం ప్రజలను బలహీనపరిచింది, ఇది అంటురోగాల వలన మరణించే వారి సంఖ్య పెరగడానికి దారితీసింది. విచారకరమే అయినప్పటికీ ఈ అంటురోగాలు ఆ రోజులలో ప్రపంచమంతటా సర్వసాధారణమే. 1918-1920ల మధ్య స్పానిష్ ఫ్లూ కారణంగా అమెరికాలోనూ, యూరపు లోనూ 2కోట్లమంది ప్రజలు చనిపోయారు. కానీ తమ ప్రజలను ప్రభుత్వాలే చంపాయని ఆ దేశాల ప్రభుత్వాలపై ఎవరూ ఆరోపణలు చేయలేదు. వాస్తవానికి ఆనాటి పరిస్థితులలో ఇటువంటి అంటువ్యాధులు ప్రబ లినప్పుడు చావుల నివారణకు ఆ ప్రభుత్వాలు చెయ్యగలిగినది ఏమీ లేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పెన్సిలిన్ కనుగొనడంతోనే ఇటువంటి అంటువ్యాధులను సమర్ధవంతంగా నివారించడం సాధ్యమయ్యింది. కానీ పెన్సిలిన్ 1940ల చివరకు గానీ సాధారణంగా అందుబాటులోకి రాలేదు.

హెర్స్ట్ పత్రికల వ్యాసాలు సంచలనాత్మక వివరాలు, చిత్రాలతో ఉక్రెయిన్ లో కోట్లాదిమంది ప్రజలు కమ్యూనిస్టులు ఉద్దేశపూర్వకంగా సృష్టించిన కరువు వలన చచ్చిపోతున్నారని నొక్కిచెప్పాయి. వారి అబద్ధాలు నిజాలుగా కనపడే విధంగా వీలైనన్ని సాధనాలనూ హెర్స్ట్ పత్రికలు ఉపయోగించి, పెట్టుబడిదారీ దేశాలలోని ప్రజాభిప్రాయం సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా తీవ్రంగా మళ్ళించడంలో సఫలమయ్యాయి. సోవియట్ యూనియన్లో కోట్లాదిమంది చనిపోతున్నారని వండివార్చిన మొట్టమొదటి మిధ్యా కథయొక్క మూలం/పుట్టుక ఇది. పాశ్చాత్య పత్రికలూ వెల్లువెత్తించిన ఉద్దేశపూర్వకంగా కమ్యూనిస్టులు ఉక్రెయిన్ లో సృష్టించారనే కరువు కథనాల వలన చెలరేగిన నిరసన ప్రదర్శనల వెల్లువలో సోవియట్ యూనియన్ ఖండనలను కానీ, హెర్స్ట్ పత్రికల అసత్యప్రచారాన్ని పూర్తిగా ఎండగట్టిన దానిని గానీ పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. ఈ పరిస్థితి 1934 నుండి 1987 వరకూ కొనసాగింది! 50సంవత్సరాలకు పైగా ప్రపంచవ్యాపితంగా అనేక తరాల ప్రజలు ఈ అపవాదులనే

Edit with WPS Office

నిజాలుగా నమ్మి సోవియట్ యూనియన్ వ్యవస్థ పట్లా ,  సోషలిజం పట్లా వ్యతిరేక దృక్పధం కలిగి ఉండేలా పెరిగారు.

## 1998లో హెర్స్ట్ యొక్క ప్రజామాధ్యమ(మాస్ మీడియా) సామ్రాజ్యం

కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్ లోని అతని స్వంత ఇంటిలో 1951లో విలియం హెర్స్ట్ చనిపోయాడు. ఈ నాటికి కూడా ప్రపంచవ్యాపితంగా తిరోగమన భావాలను వెదజల్లుతున్న ఒక ప్రజా మాధ్యమ సామ్రాజ్యాన్ని హెర్స్ట్ తన వెనుక వదిలి వెళ్ళాడు. వందకు పైగా కంపెనీలతో, 15,000 మందికి ఉపాధి కల్పిస్తూ వున్న హెర్స్ట్ కార్పోరేషన్, ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలలో ఒకటి. పత్రికలూ, పుస్తకాలు రేడియో, టీవీ, వార్తాసంస్థలు, మల్టీమీడియా (బహుళ మాధ్యమ ప్రచార సంస్థలు)లను హెర్స్ట్ సంస్థ నేడు కలిగి ఉంది.

## నిజం బయటపడటానికి 52 సంవత్సరాల ముందు.

రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీలు ఓడిపోవడంతోనే  నాజీల తప్పుడు సమాచార ప్రచారం ఆగిపోలేదు. నాజీల అబద్దాలను CIA, M15లు చేపట్టి, సోవియట్ యూనియన్ వ్యతిరేక ప్రచారంలో వాటికి ఎల్లప్పుడూ ప్రముఖ స్థానం ఇచ్చారు. రెండవ ప్రపంచ యుద్దానంతర మెకార్ధీవాద కమ్యునిస్టు వ్యతిరేక వేట (వేధింపులు) కూడా ఉక్రెయిన్ లో కోట్లాది మంది ఆకలి చావుకు గురయ్యారనే కథల మీద ఆధారపడి వృద్ధి చెందింది. 1953లో ఈ విషయంపై అమెరికాలో ఒక పుస్తకం ప్రచురించారు. ఈ పుస్తకం పేరు 'క్రెమ్లిన్ దుర్మార్గాలు'(బ్లాక్ డీడ్స్ ఆఫ్ క్రెమ్లిన్). అమెరికాలో నివసిస్తున్న, రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీలతో సహకరించిన, వారిని ప్రపంచానికి ప్రజాస్వామ్య వాదులుగా చూపుతూ అమెరికా రాజకీయ  ఆశ్రయం ఇచ్చిన, ఉక్రెనియన్ శరణార్ధులు ఈ ప్రచురణకు ఆర్ధిక వనరులను సమకూర్చారు.

రీగన్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికై, 1980లో కమ్యూనిస్టు వ్యతిరేక పవిత్ర యుద్ధాన్ని ప్రారంభించినప్పుడు ఉక్రెయిన్ లో కోట్లాదిమంది చనిపోయారనే ప్రచారాన్ని మరలా పునరుద్ధరించారు. 1984 హార్వర్డ్ ప్రొఫెసర్ 'రష్యాలో మానవ జీవితం' అనే పేరుతో  పుస్తకాన్ని ప్రచురించాడు. 1934లో హెర్స్ట్ పత్రికలు ముద్రించిన తప్పుడు సమాచారాన్నంతా ఈ పుస్తకంలో తిరిగి పునరుద్ధరించారు, కాకపోతే ఈ మారు అమెరికా యూనివర్సిటీ యొక్క గౌరవప్రదమైన దుస్తుల మాటున ఇది చేశారు. కానీ దుష్ప్రచారానికి ఇదిఅంతం కాదు. గతంలో బ్రిటిష్ రహస్య పోలీసు, ప్రస్తుతం కాలిఫోర్నియా లోని స్టాంఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా ఉన్న రాబర్ట్ కాంక్వెస్ట్ 1986లో 'హార్వెస్ట్ ఆఫ్ సారో' (దుఖాన్ని పండించడం)  అనే పేరుతో  ఇదే విషయంపై ఒక పుస్తకాన్ని వ్రాసి ప్రచురించాడు. ఈ పుస్తకాన్ని వ్రాసినందుకు గాను ఉక్రెయిన్ జాతీయ సంస్థ నుండి  80,000 డాలర్లను కాంక్వెస్ట్ అందుకున్నాడు.  కాంక్వెస్ట్ పుస్తకం ఆధారంగా 1986లో తీసిన హార్వెస్ట్ ఆఫ్  డిస్ పెయిర్ (నిరాశను పోగేసుకోవటం) అనే సినిమాకు ఇదే సంస్థ చెల్లింపులు చేసింది. ఈ సమయానికి ఉక్రెయిన్ లో చనిపోయినవారు అని అమెరికాలో  ఆరోపించబడుతున్న వారి సంఖ్య 15 మిలియన్లకు చేరింది!

Edit with WPS Office

ఏది ఏమైనప్పటికీ ఉక్రెయిన్ లో కోట్లాది మంది ఆకలితో చనిపోయారని అమెరికాలోని హెర్స్ట్ పత్రికలు చెప్పిన దానిని చిలక పలుకులులా పుస్తకాలలోనూ, సినిమాలలోనూ వల్లిస్తున్నవి పూర్తిగా  తప్పుడు సమాచారం. 1987లో టోరొంటోలో ప్రచురించిన తన పుస్తకం 'ఫ్రాడ్, ఫెమైన్ అండ్ ఫాసిజం-ద ఉక్రెయినియన్ జీనో సైడ్ మిత్ ఫ్రం హిట్లర్ టు  హార్వర్డ్' లో  కెనడా పత్రికా విలేఖరి డగ్లస్ టోటలె తర్కబద్ధంగా ఈ ఆరోపణలు పూర్తిగా అబద్దాలని ఎండగట్టాడు. ఇతర విషయాలతో పాటు ఈ పుస్తకంలో వాడిన ఆకలితో ఉన్న పిల్లల భయానక ఛాయాచిత్రాలు 1918-1921  మధ్య కాలంలో సోవియట్ యూనియన్ అంతర్యుద్ధ కాలంలో 8దేశాల సైన్యాలు చేసిన దురాక్రమణ యుద్ధ సమయంలో  లక్షలాది మంది ఆకలితోనూ, యుద్ధం వలనా చనిపోయినప్పుడు తీసిన 1922 నాటి ప్రచురణల నుండి తీసుకున్నవని నిరూపించాడు. 1934 నాటి కరువుపై వదంతులకు సంబంధించిన వాస్తవాలను డగ్లస్ టోటలె వెల్లడించి హెర్స్ట్ పత్రికలలో ప్రచురించిన అబద్దాలను వర్గీకరించి / వేరుచేసి చూపాడు.  చాలా కాలం పాటు కరువుకు గురైన ప్రాంతాలు అనబడుతున్న వాటి గురించిన కథనాలను, ఛాయా చిత్రాలను పంపిన ఒక విలేఖరి థామస్ వాల్టర్ ఎప్పుడూ ఉక్రెయిన్ లో అడుగు కూడా పెట్టలేదు, అతను మాస్కోలో కూడా ఐదు రోజులు మాత్రమే ఉన్నాడు. అమెరికా వార్తా పత్రిక 'ద నేషన్' యొక్క మాస్కో విలేఖరి లూయిస్ ఫిషర్ ఈ నిజాన్ని బయట పెట్టాడు. హెర్స్ట్ పత్రికల మాస్కోలోని వాస్తవ కరస్పాండెంట్ (విలేఖరి) M.పారట్ నిజంగా పంపిన 1933లో సోవియట్ యూనియన్ సాధించిన అద్భుతమైన పంట దిగుబడిని గురించి, ఉక్రెయిన్ లో సాధించిన అభివృద్ధిని గురించి పంపిన వాస్తవ నివేదికలను హెర్స్ట్ పత్రికలు ఎప్పుడూ ప్రచురించ లేదనే వాస్తవాన్ని కూడా ఫిషర్ బయటపెట్టాడు. ఉక్రెయిన్ కరువును గురించి నివేదికలు వ్రాసిన జర్నలిస్టు 'థామస్ వాకర్' ను వాస్తవానికి  'రాబర్ట్ గ్రీన్' అని పిలిచే వారనీ, శిక్షకు గురై కొలరెడో రాష్ట్ర జైలునుండి పారిపోయిన ఖైదీ అని టోటల్ నిరూపించాడు! ఈ వాకర్ లేదా గ్రీన్ అమెరికా తిరిగి వచ్చిన తరువాత అరెస్టై కోర్టులో హాజరైనప్పుడు , తానెప్పుడూ ఉక్రెయిన్ వెళ్లలేదని అంగీకరించాడు. స్టాలిన్ సృష్టించిన కరువు వలన 1930లలో ఉక్రెయిన్ లో కోట్లాది మంది చనిపోయారనే  అబద్దాలన్నిటి ముసుగు 1987లొ మాత్రమే  వైదొలగింది! హెర్స్ట్ ఒక నాజీ, పోలీసు ఏజెంట్ కాంక్వెస్ట్ మరి ఇతరులు తమ అబద్దాలతోనూ తప్పుడు నివేదికలతోనూ లక్షలాది మంది ప్రజలను మోసపుచ్చారు. నేడు కూడా మితవాదుల ప్రయోజనాల కొరకు ముడుపులు పుచ్చుకొని వ్రాస్తున్న రచయితల కొత్తగా ముద్రిస్తున్న పుస్తకాలలో  నాజీ హెర్స్ట్ ప్రచారంలో పెట్టిన కథనాలను తిరిగి ముద్రిస్తున్నారు.

అమెరికా లోని అనేక రాష్ట్రాలలో గుత్తాధిపత్యం కలిగి ఉన్న, ప్రపంచ వ్యాపితంగా వార్తా సంస్థలు కలిగిఉన్న హెర్స్ట్  పత్రికలు గెస్టపో యొక్క గొప్ప మెగా ఫోన్ (ప్రచార సాధనం). గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యం లో ఉన్న ప్రపంచంలో గెస్టపో అబద్ధాలను నిజాలుగా మలచటానికి, డజన్ల కొద్దీ వార్తా పత్రికలు, రేడియోలు ఆ తరువాత టీవీ ల ద్వారా ప్రపంచమంతా వెదజల్లడానికి హరిస్ట్ ప్రెస్ కు సాధ్యమయ్యింది. గెస్టపో అంతరించి పోయిన తరువాత సోవియట్ యూనియన్ లోని సోషలిజానికి వ్యతిరేకంగా ఈ మురికి ప్రచార యుద్ధం  CIA దాని కొత్త పోషకుడిగా నిర్లజ్జగా కొనసాగింది. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాలను అమెరికా ప్రెస్ స్వల్పంగా కూడా తగ్గించలేదు. మొదట గెస్టపో తరఫున ఆ తరువాత CIA తరఫున ఈ అబద్దాల వ్యాపారం కొనసాగుతూనే ఉంది.

## కల్పిత గాథల వెనుక రాబర్ట్ కాంక్వెస్ట్

Edit with WPS Office

బూర్జువా పత్రికలలో విస్తృతంగా ఉదహరించబడుతున్న, నిజమైన బూర్జువా దైవజ్ఞుదిన ఇతనిపై ఈ సమయంలో నిర్దిష్టంగా దృష్టిసారించవలసియుంది. సోవియట్ యూనియన్ లో కోట్లాదిమంది చనిపోయారని చాలా ఎక్కువగా వ్రాసిన ఇద్దరు రచయితలలో కాంక్వెస్ట్ ఒకడు. నిజానికి రెండవ ప్రపంచ యుద్ధ సమయం నుండి ప్రచారంలో పెట్టిన సోవియట్ యూనియన్ గురించిన అబద్దాల, కల్పిత గాధల సృష్టికర్త ఇతనే. 'ద గ్రేట్ టెర్రర్' ('మహా భీభత్సం'), (1969), 'ద హార్వెస్ట్ ఆఫ్ సారో' ('విషాదాన్ని పండించడం') (1986) అనే అతని రచనల ద్వారా అతను ప్రముఖుడి గా గుర్తింపు పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నాజీలతో సహకరించిన, అమెరికాలో శరణార్ధులుగా ఉంటున్న, మితవాద పార్టీలకు చెందిన ఉక్రెయిన్ బహిష్కృతులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఉక్రెయిన్ లోనూ, గులగ్ లేబర్ కాంపులలోనూ(నిర్బంధ శ్రామిక శిబిరాలలోనూ) లక్షలాది మంది ఆకలిచావులకు గురయ్యారని ఇతను అతని పుస్తకాలలో వ్రాశాడు. కాంక్వెస్ట్ యొక్క కధానాయకులు (హీరోలు) చాలామంది 1942లో ఉక్రెయిన్ లోని యూదు ప్రజల మారణహోమంలో పాల్గొన్న యుద్ధ నేరస్తులు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం యుద్ధ నేరస్తునిగా శిక్షకు గురైన మైకోల లెవెడ్ అనే వాడు వీరిలో ఒకడు. లెవెడ్ నాజీల ఆక్రమణలో ఎల్వోవ్ లో సెక్యూరిటీ చీఫ్ గా ఉన్నాడు. యూదులపై 1942లో జరిగిన భయంకర హింసలకు నాయకత్వం వహించాడు. లెబెడ్ ను అమెరికాకు 1949లో CIA తీసుకు వెళ్ళింది. అక్కడ అతను అక్కడ తప్పుడు సమాచారం యొక్క మూల సరఫరాదారుగా పనిచేశాడు.

కాంక్వెస్ట్ పుస్తకాల శైలి హింసాత్మక, ఉన్మాదభరిత కమ్యూనిస్టు వ్యతిరేకత. తన 1969నాటి పుస్తకంలో 1932-1933లలో సోవియట్ యూనియన్ లో ఆకలి చావులకు గురైన వారి సంఖ్య 50 నుండి 60 లక్షల వరకు ఉందని అందులో సగం ఉక్రెయిన్ లోనే జరిగిందనీ కాంక్వెస్ట్ మనకు చెబుతాడు. కానీ 1983లో రీగన్ యొక్క కమ్యూనిస్టు వ్యతిరేక పవిత్ర యుద్ధం సమయంలో ఈ ఆకలి చావుల కాలాన్ని 1937 వరకు పొడిగించి ఆకలి చావులకు గురైన వారి సంఖ్యను కోటి నలభై కి పెంచాడు! ఇటువంటి వాదనలు అతనికి బాగానే ప్రతిఫలాన్ని తెచ్చిపెట్టాయి, 1986లో తన అధ్యక్ష ఎన్నికల సందర్భంలో అమెరికా ప్రజలను రష్యా ఆక్రమణకు సుముఖులను చేసేటందుకు ఉద్దేశించిన కధనాలను వ్రాయడానికి రీగన్ అతన్ని నియమించాడు. 'రష్యన్లు వచ్చినప్పుడు ఏమి చెయ్యాలి – ఒక మనుగడవాదుల కర దీపిక' అనేది అందులోని సారం! ఒక చరిత్ర ప్రొఫెసర్ నుండి విచిత్రమైన పదాలు వస్తున్నాయి!

సోవియట్ యూనియన్ కూ, స్టాలిన్ కూ వ్యతిరేకంగా అబద్దాలనూ, కల్పితాలనూ మొదట రహస్య పోలీసు ఏజంటు గానూ ఆ తరువాత కాలిఫోర్నియా లోని స్టాంఫోర్డ్ యూనివర్సిటీలో చరిత్ర ప్రొఫెసర్ గానూ ప్రచారం చెయ్యడం లోనే తన జీవితాన్నంతా వెళ్ళబుచ్చిన వ్యక్తి నుండి అటువంటి రాతలు రావడంలో విచిత్రం ఏమీ లేదు. కాంక్వెస్ట్ యొక్క గతాన్ని గార్డియన్ పత్రిక 1978, జనవరి 27నాటి ఒక వ్యాసంలో బయట పెట్టింది. కాంక్వెస్ట్, బ్రిటీష్ రహస్య పోలీసు శాఖ అంటే సమాచార పరిశోధన విభాగం/డిపార్టుమెంట్ (IRD) యొక్క తప్పుడు సమాచారం అందించే విభాగం యొక్క ఏజెంటు అని ఆ వ్యాసంలో గుర్తించింది. IRD అనేది 1947లో ఏర్పాటు చేసిన విభాగం. ( మొదట దీనిని కమ్యూనిస్టు సమాచార బ్యూరో అని పిలిచే వారు.) ప్రపంచ వ్యాపితంగా ప్రజాభి ప్రాయాన్ని ప్రభావితం చెయ్య గలిగిన రాజకీయ నాయకులలోనూ,

Edit with WPS Office

జర్నలిస్టులలోనూ (విలేఖరుల లోనూ) మరి ఇతరులలోనూ తప్పుడు కథనాలను ప్రచారంలో పెట్టి కమ్యూనిస్టుల ప్రభావాన్ని అడ్డుకోవడం దీని ప్రధాన కర్తవ్యం. బ్రిటన్ లోనూ, విదేశాల లోనూ IRD యొక్క కార్యకలాపాలు చాలా విస్తృతమైనవి. తీవ్ర మితవాద వర్గాలతో దానికి గల సంబంధాలు వెల్లడవడంతో 1977లో అధికారికంగా IRDని రద్దు చేయవలసి వచ్చినప్పుడు ఒక్క బ్రిటన్ లోనే 100కు పైగా ప్రఖ్యాతి గాంచిన జర్నలిస్టులకు IRDతో సంబంధాలు ఉన్నాయనీ, అది వారు వ్రాసే వ్యాసాలకు అవసరమైన సమాచారాన్ని క్రమం తప్పకుండా అందించేదని వెల్లడయ్యింది. ద ఫైనాన్షియల్ టైమ్స్, ద టైమ్స్, ద ఎకనమిస్ట్, డెయిలీ మెయిల్, డెయిలీ మిర్రర్, ద ఎక్స్ ప్రెస్, ద గార్డియన్ వంటి మరి ఇతర అనేక ప్రధాన బ్రిటిష్ వార్తాపత్రికలలో ఇది నిత్య కృత్యంగా జరిగేది. రహస్య పోలీసులు ప్రజలకు పెద్ద ఎత్తున చేరే వార్తలను ఏ విధంగా తారుమారు చేస్తున్నారో గార్డియన్ బయట పెట్టిన వాస్తవాలు మనకు సూచనప్రాయంగా తెలుపుతున్నాయి.

దానిని ఏర్పాటు చేసినప్పటి నుండి 1956 వరకు రాబర్ట్ కాంక్వెస్ట్ IRD కొరకు పనిచేశాడు. సోవియట్ యూనియన్ యొక్క అంధ చరిత్ర అనే దానిపై తప్పుడు కథలను సృష్టించి వాటిని నిజాలుగా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయ గలిగిన పత్రికలకు మరి ఇతరులకు అందించడమే కాంక్వెస్ట్ యొక్క పని. అతను అధికారికంగా IRDని వదలినప్పటినుండి IRD రహస్య పోలీసు సేవల మద్దతుతో సూచించిన విధంగా పుస్తకాలు వ్రాయడాన్ని కాంక్వెస్ట్ కొనసాగించాడు. అతని పుస్తకం 'ద గ్రేట్ టెర్రర్' (మహా బీభత్సం) 1937లో సోవియట్ యూనియన్ లో జరిగిన అధికారాన్ని చేజిక్కించుకోవడానికి జరిగిన పోరాటంపై అల్లిన ప్రాథమికంగా మితవాద కథనం. తాను రహస్య పోలీసుల సేవలో పనిచేస్తున్నప్పుడు తాను వ్రాసిన వాటిని మరలా సంకలనం చేసినదే ఈ పుస్తకం. ఈ పుస్తకరచనను IRD సహకారంతో పూర్తి చేసి, ప్రచురించాడు. సాధారణంగా CIA అందించిన సమాచారం ఆధారంగా వచ్చే సాహిత్యాన్ని ప్రచురణ చేసే ప్రేగేర్ ప్రెస్ ఈ ప్రచురణ సంస్థలో మూడవ వంతు భాగాన్ని కొన్నది. తీవ్ర మితవాద వర్గాల, మరియూ కాంక్వెస్ట్ యొక్క అబద్దాలు, జనాభాలో పెద్ద సంఖ్యలో వ్యాప్తి చెందడం పక్కాగా జరగడానికి వీలుగా, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పత్రికా రంగంలో, రేడియో, టీవీల్లో పని చేస్తున్నటువంటి 'ఉపయోగపడే మూర్ఖులకు' బహుమతిగా ఇవ్వడానికి ఉద్దేశించినది ఈ కాంక్వెస్ట్ పుస్తకం. సోవియట్ యూనియన్ పై ముఖ్య మైన సమాచారాన్ని అందిస్తున్న మౌలిక సరఫరా దారులైన తీవ్ర మితవాద చరిత్రకారులలో ఒకడిగా కాంక్వెస్ట్ ఈ నాటికీ కొనసాగుతున్నాడు.

## అలెగ్జాండర్ సోల్జెనెత్సిన్

సోవియట్ యూనియన్ లో లక్షలాది మంది తమ ప్రాణాలు లేదా స్వాతంత్ర్యాన్ని కోల్పోయారని వ్రాసిన పుస్తకాలతోనూ, వ్యాసాలతోనూ ఎల్లప్పుడూ సంబంధం కలిగి ఉన్న మరొక వ్యక్తి రష్యన్ రచయిత అలెగ్జాండర్ సోల్జెనెత్సిన్. తన పుస్తకం 'గులగ్ ఆర్చిపెలగో' ద్వారా 1960ల చివరకు పెట్టుబడిదారీ ప్రపంచమంతటా ప్రశస్తిపొందాడు. సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా విప్లవ ప్రతీఘాత చర్యలకు పాల్పడినందుకు అతనికి 1946లో 8 సంవత్సరాలు నిర్బంధ శ్రామిక శిబిరంలో ఉండేటట్లు శిక్ష వేశారు. సోల్జెనెత్సిన్ ప్రకారం సోవియట్ యూనియన్ హిట్లర్ తో రాజీ కుదుర్చుకుని ఉంటే రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీతో సోవియట్ యూనియన్

Edit with WPS Office

యొక్క పోరాటం నివారించేవారు. సోవియట్ యూనియన్ ప్రజలపై యుద్ధం యొక్క భయానక ప్రభావాలకు అతని అభిప్రాయంలో హిట్లర్ కన్నా సోవియట్ ప్రభుత్వం మరియు స్టాలిన్ లు అధ్వాన్నం. నాజీల పట్ల తన సానుభూతిని సోల్జెనెత్సిన్ ఎప్పుడూ దాచుకోలేదు. దేశ ద్రోహిగా అతన్ని ఖండించారు.

1962లో సోవియట్ యూనియన్ లో సోల్జెనెత్సిన్ తన పుస్తకాలను సోవియట్ యూనియన్ లో1962లో నికితా కృశ్చేవ్ ఆమోదంతో ప్రచురించడం ప్రారంభించాడు. ప్రచురించిన మొదటి పుస్తకం ఒక ఖైదీ యొక్క జీవితాన్ని గురించిన 'ఇవాన్ డెనిసోవిచ్ జీవితంలో ఒక రోజు' అనే పుస్తకం. స్టాలిన్ యొక్క సోషలిస్టు వారసత్వాన్ని ఎదుర్కోవడానికి కృశ్చేవ్ సోల్జెనెత్సిన్ గ్రంధాలను ఉపయోగించాడు. 1970లో సాహిత్యానికి గాను అతని పుస్తకం 'గులగ్ ఆర్చిపెలగో'కు నోబుల్ బహుమతి వచ్చింది. అప్పుడు పెట్టుబడిదారీ ప్రపంచంలో అతని పుస్తకాలు పెద్దమొత్తంలో ప్రచురించడం ప్రారంభం అయ్యింది. సోవియట్ యూనియన్ యొక్క సోషలిజాన్ని ఎదుర్కోవడంలో సామ్రాజ్యవాదానికి ఆ పుస్తకాల రచయిత అత్యంత విలువైన సాధనాల్లో ఒకటైనాడు. సోవియట్ యూనియన్లో లక్షలాది మంది చనిపోయారనే ప్రచారానికి, నిర్బంధ శ్రామిక శిబిరాలపై అతని గ్రంధాలు తోడయ్యాయి, పెట్టుబడి దారీ మాస్ మీడియా వాటిని నిజాలుగా ప్రచారం చేసింది. 1974లో సోల్జెనెత్సిన్ తన రష్యా పౌరసత్వాన్ని వదులుకొని స్విట్జర్లాండ్ కు, ఆ తరువాత అక్కడి నుండి అమెరికాకు వలస వెళ్ళాడు. ప్రజాస్వామ్యం కొరకూ, స్వాతంత్రం కొరకూ పోరాడుతున్న గొప్ప యోధునిగా ఆ సమయంలో పెట్టుబడిదారీ పత్రికలు పరిగణించాయి. సోషలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచార యుద్ధానికి అడ్డు రాకుండా అతని నాజీ సానుభూతి చరిత్రని పాతిపెట్టారు.

అమెరికాలో సోల్జెనెత్సిన్ ను ముఖ్యమైన సమావేశాలలో ప్రసంగించమని తరచుగా ఆహ్వానించేవారు. ఉదాహరణకు 1975లో AFL-CIO యూనియన్ కాంగ్రెస్ లో అతను ప్రధాన వక్త, 1975, జులై 15న అమెరికా సెనేట్ లో ప్రపంచ పరిస్థితిపై ఉపన్యాసం ఇవ్వమని అతనిని ఆహ్వానించారు! అత్యంత ప్రగతినిరోధక స్థితి తీసుకోవడానికి, వాదించడానికి, ప్రచారం చెయ్యడానికి, హింసాత్మక ఉద్యమాలను రెచ్చగొట్టడానికే అతని ఉపన్యాసాలు ఉద్దేశించినవి. ఇతర విషయాలతో పాటు అమెరికాపై వియత్నాం విప్లవ విజయం తరువాత వియత్నాంపై దాడిచెయ్యాలని అతను ఆందోళన చేశాడు. ఇంకా పోర్చుగల్ లో 40 సంవత్సరాల ఫాసిస్టు పాలన తరువాత 1974 ప్రజా విప్లవంలో వామపక్ష సైనికాధికారులు ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత పోర్చుగల్ లో అమెరికా సైనిక జోక్యానికి అనుకూలంగా సోల్జెనిత్సిన్ ప్రచారం నిర్వహించాడు; అమెరికా జోక్యం చేసుకోకపోతే అది (పోర్చుగల్) వార్సా సంధి దేశాలతో కలుస్తుందని అతని అభిప్రాయం! పోర్చుగల్ ,ఆఫ్రికా వలసలను విముక్తి చెయ్యాలని సోల్జెనేత్సిన్ ఎల్లప్పుడూ తన ప్రసంగాలలో ప్రలాపించాడు.

సోల్జెనిత్సిన్ ప్రసంగాల ప్రధాన ఒత్తిడంతా ఉత్తర వియత్నాంలో బందీలైన, బానిసలైన లక్షలాది అమెరికన్లను సోవియట్ రష్యాలో కాల్చి చంపారనే సోల్జెనెత్సిన్ ఆరోపణల ఆధారంగా ప్రధానంగా సోషలిజానికి వ్యతిరేకంగా ఎల్లప్పుడూ మురికి యుద్ధం చెయ్యడాన్ని గురించే! అమెరికన్లను వియత్నాంలో బానిస కార్మికులుగా వినియోగిస్తున్నారన్న సోల్జెనెత్సిన్ ఆలోచన ఆధారంగా వియత్నాం యుద్ధంపై రాంబో సినిమాలు పుట్టుకు వచ్చాయి. సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య శాంతికి అనుకూలంగా వ్రాయడానికి ధైర్యం చేసిన అమెరికా పత్రకారులను సోల్జెనెత్సిన్ తన

Edit with WPS Office

ప్రసంగాలలో దేశ ద్రోహులు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించే వాడు. అమెరికా కన్నా యుద్ధ విమానాలు, ట్యాంకులలో 5 నుండి 7 రెట్లు, అణ్వాయుధ సామర్థ్యంలో 2లేదా 3 లేదా 5రెట్లు అధిక సామర్ధ్యంతో ఉన్న సోవియట్ యూనియన్ ను దీటుగా ఎదుర్కొనడానికి అమెరికా సైనిక సామర్థ్యాన్ని పెంచాలని సోల్జెనెత్సిన్ వాదించేవాడు. సోవియట్ యూనియన్ గురించి తీవ్ర మితవాదుల భావజాలానికి సోల్జెనెత్సిన్ ప్రసంగాలు ప్రాతినిధ్యం వహించేవి. అతను తనకు తానుగా బహిరంగంగా ఫాసిజాన్ని సమర్ధించడంలో మితవాదుల కంటే మరింత ముందుకు వెళ్ళాడు.

## ఫ్రాంకో ఫాసిజానికి మద్దతు

1975లో ఫ్రాంకో చనిపోయిన తరువాత స్పానిష్ ఫాసిస్టు ప్రభుత్వం రాజకీయ పరిస్తితులపై తన పట్టును 1976 ప్రారంభంలో కోల్పోవడం ప్రారంభించింది, స్పెయిన్ లో జరుగుతున్న ఘటనలు ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించాయి. స్వాతంత్రాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ కోరుతూ సమ్మెలూ, ప్రదర్శనలూ జరిగాయి. సామాజిక ఆందోళనలను శాంతింప చేయడానికి ఫ్రాంకో వారసుడైన స్పెయిన్ రాజు జాన్ కార్లోస్ కొంత సరలీకరణను చేపట్టడానికి చాలా జాగ్రత్తగా చర్యలు చేపట్టాడు.

స్పానిష్ రాజకీయ చరిత్రలోని అతి ముఖ్యమైన ఈ సమయంలో, అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ మాడ్రిడ్ లో ప్రత్యక్షమై శనివారం రాత్రి మార్చి 20న అత్యంత ప్రేక్షక ఆదరణ పొందే సమయంలో డైరెక్టిసిమో కార్యక్రమానికి ఇంటర్వ్యూ ఇచ్చాడు. (1976, మార్చి 21 స్పానిష్ వార్తాపత్రికలు, ABC మరియు Ya లను చూడండి). ముందే ప్రశ్నలు అందుకున్న సోల్జెనిత్సిన్ ఈ సందర్భాన్ని అన్నిరకాల విప్లవ ప్రతీఘాత/ తిరోగమన ప్రకటనలు ఇవ్వడానికి వాడుకున్నాడు. అతని ఉద్దేశం రాజు చేపట్టిన సరళీకరణ చర్యలు అని పిలవబడుతున్న వాటిని సమర్ధించడం కాదు. దానికి విరుద్ధంగా సోల్జెనిత్సిన్ ప్రజాస్వామిక సంస్కరణలకు వ్యతిరేకంగా హెచ్చరించాడు. తన టెలివిజన్ ఇంటర్వ్యూలో సోషలిజం బాధితులు 11కోట్ల మంది రష్యన్లు చనిపోయారనీ, పోలిస్తే సోవియట్ రష్యాలో ప్రజలు బానిసత్వానికి గురౌతుండగా స్పెయిన్ లో ప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్రం అనుభవిస్తున్నారని పోల్చి చెప్పాడు. స్పెయిన్ లో ఉన్నది నియంతృత్వం అని భావిస్తున్న 'ప్రగతిశీల వర్గాలను' ఆదర్శవాదులని ఆరోపించాడు. ప్రజాస్వామిక ప్రతిపక్షం లోని ఉదారవాదులు, సోషల్ డెమోక్రాట్లు, కమ్యునిస్టులు ఎవరైనా కూడా అతని దృష్టిలో ప్రగతిశీలురే. గత శరదృతువులో సోల్జెనిత్సిన్ ఈ విధంగా చెప్పాడు: 'స్పానిష్ తీవ్రవాదుల [అంటే ఫ్రాంకో ప్రభుత్వం మరణదండన విధించిన ఫాసిస్టు వ్యతిరేకులు]విషయంలో ప్రపంచ ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారని తీవ్రవాద చర్యలకు మద్దతు ఇస్తున్న అన్ని వేళలా ప్రగతిశీల ప్రజాభిప్రాయం ప్రజాస్వామిక రాజకీయ సంస్కరణలను డిమాండు చేస్తున్నది.' 'వేగంగా ప్రజాస్వామ్య సంస్కరణలు కోరుతున్న వారు రేపు లేదా ఆమరుసటిరోజు ఏమి జరుగుతుందో తెలుసుకున్నారా? స్పెయిన్ లో రేపు ప్రజాస్వామ్యం రావచ్చు, రేపటి తరువాత ప్రజాస్వామ్యం నుండి నిరంకుశత్వం లోకి పోకుండా ఆపగలరా?' అటువంటి ప్రకటనలు స్వేచ్ఛ లేని దేశాలలోని పాలకులకు మద్దతుగా చూడడం జరగదా అని జాగ్రత్తగా ప్రశ్నించిన విలేఖరులకు 'స్వేచ్ఛ లేని ఒకే ఒక ప్రదేశం నాకు తెలుసు, అది సోవియట్ రష్యా అని సోల్జెనిత్సిన్ జవాబిచ్చాడు. స్పానిష్ టెలివిజన్లో సోల్జెనిత్సిన్ చేసిన ప్రకటనలు అతను ఈ

Edit with WPS Office

రోజువరకూ సమర్ధిస్తున్న సిద్ధాంతానికి, స్పానిష్ ఫాసిజానికి ప్రత్యక్ష మద్దతే. అమెరికాలోని తన 18 సంవత్సరాల ప్రవాస జీవితంలో ప్రజల దృష్టినుండి ఎందుకు అదృశ్యమయ్యాడు అనేదానికీ, పెట్టుబడిదారీ దేశాల నుండి పూర్తి మద్దతు పొందలేకపోవడానికి కూడా ఇది ఒక కారణం. సోషలిజానికి వ్యతిరేకంగా తాము జరుపుతున్న నీచమైన యుద్ధంలో సోల్జెనిత్సిన్ వంటి వ్యక్తిని వాడుకోవడం పెట్టుబడిదారులకు స్వర్గం నుంచి వచ్చిపడిన బహుమతి. కానీ ప్రతిదానికీ కొన్ని పరిమితులు ఉన్నాయి. కొత్త పెట్టుబడిదారీ రష్యాలో రాజకీయ ముఠాలకు పాశ్చాత్య దేశాల మద్దతును నిర్ణయించేది అటువంటి ముఠాలలో వెతికి పూర్తిగా, సరళంగా అధిక లాభాలు ఇస్తూ వ్యాపారం చేసే సామర్ధ్యం ఉందా అనేది నిర్ణయిస్తుంది. ఫాసిజం రష్యాలో ప్రత్యామ్నాయ రాజకీయ పాలనగా వ్యాపారానికి మంచిది కాదని భావించారు. ఆ కారణంగానే పాశ్చాత్య దేశాల మద్దతుకు సంబంధించినంతవరకు రష్యా కొరకు సోల్జెనిత్సిన్ యొక్క రాజకీయ ప్రణాలికలు మృతప్రాయమైనవి. రష్యా యొక్క రాజ కీయ భవిష్యత్తుకు సోల్జెనిత్సిన్ కోరుకున్నది సాంప్రదాయక రష్యన్ ఆర్ధోడాక్స్ చర్చితో చేతులుకలిపి నడిచే జారిస్టు నిరంకుశ పాలన! అత్యంత అహంకార పూరిత సామ్రాజ్యవాదులు కూడా ఈ స్థాయిలోని రాజకీయ మూర్ఖత్వానికి మద్దతు ఇవ్వడానికి ఆసక్తి చూపరు. సోల్జెనిత్సిన్ ను సమర్ధిస్తున్న వారిని పాశ్చాత్య దేశాలలో చూడాలంటే అత్యంత తీవ్ర మితవాద బుర్రలేని వాళ్లలోనే వెతకాలి.

## నాజీలు, పోలీసులు మరియు ఫాసిస్టులు

అందుచేత సోవియట్ యూనియన్ లో లక్షలాదిమంది జైళ్ళపాలైన , చనిపోయిన వాటికి సంబంధించిన నాజీ విలియం హెర్స్ట్, పోలీసు రహస్య ఏజంటు రాబర్ట్ కాంక్వెస్ట్, మరియూ ఫాసిస్టు అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ వంటి ఈ బూర్జువా కల్పిత గాధలు అత్యంత విలువైనవి. ఇతనిచ్చిన సమాచారమే ప్రపంచ వ్యాపితంగా ఉన్న పెట్టుబడిదారీ (మాస్ మీడియా) ప్రసార సాధనాలు వినియోగించుకున్నందున, కొన్ని యూనివర్సిటీలలో మొత్తం పీఠాలనే వాటి ఆధారంగా ఏర్పాటు చేసినందున కాంక్వెస్ట్ ప్రధాన పాత్ర పోషించాడు. కాంక్వెస్ట్ వ్రాతలన్నీ అత్యుత్తమ స్థాయికి చెందిన పోలీసు తప్పుడు సమాచారం అనడంలో సందేహమేమీ లేదు. 1970లలో సోల్జెనిత్సిన్ నుండి, యాన్డ్రీ సకరోవ్, రాయ్ మెద్వెదేవ్ వంటి అనేక మంది రెండవ శ్రేణి వారి నుండీ కాంక్వెస్ట్ కు పెద్దమొత్తంలో సహాయం అందింది. అదనంగా ప్రపంచ వ్యాపితంగా ఇక్కడా మరియు అక్కడా తమను తాముగా చనిపోయిన, కారాగారంలో ఉంచిన వారి సంఖ్యలను ఊహించడానికి అంకితం చేసుకున్న, బూర్జువా ప్రెస్ నుండి పెద్ద మొత్తంలో ప్రతిఫలం పొందిన వ్యక్తులు తెరపైకి వచ్చారు. కానీ చివరకు వీటిలోని నిజం బయటపడింది, తప్పుడు చరిత్రను వ్రాసిన వారి అసలు రంగు బయటపడింది. చారిత్రిక దర్యాప్తుకు పార్టీ రహస్య ఆర్కైవ్ లను తెరవాలని గోర్బచేవ్ తీసుకున్న నిర్ణయం ఎవరూ ఊహించని పరిణామాలను (ఇచ్చింది)కలిగి ఉంది.

## ఆర్కైవ్ లు అసత్య ప్రచారాలను బయటపెట్టాయి

సోవియట్ యూనియన్ లో లక్షలాది మంది చనిపోయారనే ఊహాగానం సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా జరిపిన నీచమైన ప్రచారంలో భాగమే. ఈ కారణంగానే సోవియట్ యూనియన్ ఇచ్చిన వివరణలు, ఖండనలు ఎప్పుడూ పెట్టుబడి

Edit with WPS Office

దారీ పత్రికలు తీవ్రంగా తీసుకోలేదు, వాటికి స్థానం ఇవ్వలేదు సరికదా అందుకు భిన్నంగా వారిని విస్మరించారు.కల్పితాలను ప్రచారంలో పెట్టడానికి పెట్టుబడి దారుల చెల్లింపులను అందుకున్న నిపుణలకు వారు కోరినంత జాగా పత్రికలలో కేటాయించారు. ఎటువంటి కల్పితాలవి? చనిపోయిన, ఖైదుచేసిన లక్షలాది మంది అనే కాంక్వెస్ట్ మరి ఇతర విమర్శకులు పేర్కొన్న సంఖ్యలలో, సాధారణంగా ఉన్నవన్నీ కూడా ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా తప్పుడు గణాంక అంచనాలూ, మూల్యాంకన పద్ధతుల వలనా వచ్చినవి.

## మోసపూరిత పద్ధతులు లక్షలాదిమంది చనిపోయినట్లు చూపాయి

కాంక్వెస్ట్, సోల్జెనిత్సిన్, మెద్వెదేవ్ మరి ఇతరులు సోవియట్ యూనియన్ ప్రచురించిన గణాంకాలను, ఉదాహరణకు జాతీయ జనాభా గణనలు, వాటికి దేశంలో నెలకొన్న పరిస్థితులను పరిగణన లోకి తీసుకోకుండా వారు ఊహించిన జనాభా పెరుగుదలను కలిపారు. ఇచ్చిన సంవత్సరాల ఆఖరుకు ఎంత మంది జనాభా ఉండాలి అనే దానిపై ఈ విధంగా వారు తాము కోరుకున్న నిర్ణయాలకు వచ్చారు. ఈ రకంగా వచ్చిన లెక్కల ప్రకారం తప్పిపోయిన జనాభాను సోషలిజం కారణంగా చనిపోయిన వారు లేదా ఖైదీలు అని వాదించారు. ఈ పద్ధతి చాలా సులభమైనది కానీ పూర్తిగా తప్పుడు పద్ధతి. ఇటువంటి ముఖ్యమైన రాజకీయ ఘటనలను బహిరంగ పరచడాన్ని, అవే కనుక పాశ్చాత్య ప్రపంచానికి సంబంధించిన వెల్లడింపులు అయితే వాటిని ఎప్పటికీ అంగీకరించరు. అటువంటప్పుడు ప్రొఫెసర్లు, చరిత్రకారులు ఇటువంటి కల్పితాల పట్ల అభ్యంతరం తెలిపేవారు. కాని ఈ కల్పనలకు గురయ్యేది సోవియట్ యూనియన్ కావడంతో ఆ కల్పనలు ఆమోదయోగ్యమయ్యాయి. ప్రొఫెసర్లు, చరిత్రకారులు వృత్తిపరమైన నైతిక విలువలకన్నా వృత్తిలో తమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడమే దీనికి ఒక కారణం.

సంఖ్యలలో , విమర్శకుల తుది ముక్తాయింపులు ఏమిటి? రాబర్ట్ కాంక్వెస్ట్ అభిప్రాయం ప్రకారం (అతను 1961లో వేసిన ఒక అంచనా) 1930ల ప్రారంభంలో సోవియట్ యూనియన్ లో 60 లక్షల మంది ఆకలి చావులకు గురయ్యారు. 1986లో ఈ సంఖ్యను కాంక్వెస్ట్ 1కోటి 40 లక్షలకు పెంచాడు. గులగ్ శ్రామిక శిబిరాలను గురించి అతను చెప్పినదానికి సంబంధించి వారిని అక్కడ అదుపులో ఉంచారు, కాంక్వెస్ట్ చెప్పినదాని ప్రకారం పార్టీలో, సైన్యంలో, ప్రభుత్వ యంత్రాంగంలో ప్రక్షాళన ప్రారంభానికి ముందు 1937లో 50 లక్షల మంది ఖైదీలు ఉన్నారు, 1937- 1938లలో వీరికి తోడు మరో 70 లక్షల మంది ఖైదీలు ఉన్నారు, దీనితో 1939 నాటికి శ్రామిక శిబిరాలలోని ఖైదీల సంఖ్య 1కోటి 20 లక్షలకు చేరుకుంది. కాంక్వెస్ట్ యొక్క ఈ 1కోటి 20 లక్షల మందీ రాజకీయ ఖైదీలే! శ్రామిక శిబిరాలలో సాధారణ నేరస్తులు కూడా ఉన్నారు. కాంక్వెస్ట్ ప్రకారం వీరు రాజకీయ ఖైదీల కన్నా ఎక్కువగా ఉండేవారు. దీనర్థం కాంక్వెస్ట్ ప్రకారం సోవియట్ యూనియన్లోని శ్రామిక శిబిరాలలో 2కోట్ల 50లక్షల నుండి 3 కోట్ల వరకు ఖైదీలు ఉండేవారు.

మరలా కాంక్వెస్ట్ ప్రకారం, 1937-1939 మధ్య పది లక్షల రాజకీయ ఖైదీలను కాల్చివేశారు, మరొక ఇరవై లక్షల మంది ఆకలిచావులకు గురయ్యారు. కాంక్వెస్ట్ ప్రకారం, 1937-1939 మధ్య జరిగిన ప్రక్షాళన ఫలితంగా వచ్చిన తుది సంఖ్య 90 లక్షలు, వీరిలో

Edit with WPS Office

30 లక్షల మంది జిల్లాలో చనిపోయారు. 1930 నుండి 1953 మధ్య బోల్షివిక్కులు 1కోటి 20లక్షల మంది రాజకీయ ఖైదీల ను చంపారనే అంతిమ నిర్ధారణకు రావడానికి వీలు కల్పించే విధంగా ఈ గణాంకాలను వెంటనే గణాంక సర్దుబాటుకు కాంక్వెస్ట్ గురిచేశాడు. వీటికి 1930ల నాటి కరువు వలన చనిపోయారని చెప్పే వారిని కలిపి, బోల్షివిక్కులు 2కోట్ల 60లక్షల మందిని చంపారనే నిర్ధారణకు కాంక్వెస్ట్ వచ్చాడు. అతని గణాంక హస్తలాఘవంలో 1950లో 1కోటి 20 లక్షల మంది రాజకీయ ఖైదీలు సోవియట్ యూనియన్ లో ఉన్నారని పేర్కొన్నాడు.

అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ కొంచం అటూ ఇటూగా కాంక్వెస్ట్ అనుసరించిన గణాంక పద్ధతినే అనుసరించాడు. కానీ ఈ నకిలీ-శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించడం ద్వారా వివిధ సిద్ధాంతాల ఆధారంగా అతను  మరింత తీవ్రమైన నిర్ణయాలకు వచ్చాడు. 1932-1933ల నాటి కరువు వలన చనిపోయినా వారు 60లక్షలు అనే కాంక్వెస్ట్ అంచనాను సోల్జెనిత్సిన్ ఆమోదించాడు. ఏది ఏమైనప్పటికీ 1936-1939 ప్రక్షాళనలకు సంబంధించినంతవరకు ప్రతి సంవత్సరం కనీసం 10 లక్షల మంది చనిపోయారని అతను నమ్మాడు. మనకు ఆవిధంగా చెప్పి సమిష్టి వ్యవసాయీకరణ కాలం నుండి 1953లో స్టాలిన్ మరణం వరకు సోవియట్ యూనియన్ లో కమ్యూనిస్టులు 6కోట్ల 60లక్షల మందిని చంపారని సోల్జెనిత్సిన్ సమీక్షించాడు.  అతను చెప్పినట్లు రెండవ ప్రపంచ యుద్ధంలో చనిపోయిన 4కోట్ల 40 లక్షల మంది మరణాలకు సోవియట్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నాడు. సోషలిజం వలన 11 కోట్ల మంది రష్యన్లు చనిపోయారని ఆయన తన అంతిమ అభిప్రాయం వెల్లడించాడు. ఖైదీలకు సంబంధించినంతవరకు 1953లో శ్రామిక శిబిరాలలో  2కోట్ల 50లక్షల మంది ఖైదీలు ఉన్నారని సోల్జెనిత్సిన్ చెప్పాడు.

## గోర్బచేవ్ (ఆర్కైవ్లను) పురాతన పాత్ర భాండాగారాలను తెరచాడు.

పైన పేర్కొన్న, పెద్ద మొత్తం లో ముడుపులు అందుకొని చేసిన కాల్పనిక సంఖ్యల సేకరణలను శాస్త్రీయ పద్ధతిలో కనుగొన్న అసలైన నిజాలుగా ప్రదర్శిస్తూ 1960లలో పెట్టుబడిదారీ పత్రికలలో కనుపించాయి.

ఈ కల్పనల వెనుక పాశ్చాత్య రహస్య పోలీసులు ప్రత్యేకించి అమెరికాకు చెందిన CIA మరియు బ్రిటిష్ M15లు పొంచి ఉన్నాయి. ప్రజాభిప్రాయంపై జనబాహుళ్య ప్రచార సాధనాల (మాస్ మీడియా) ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నదంటే పాశ్చాత్య దేశాలలోని ప్రజలలో అత్యధికులు నేటికి కూడా వారిచ్చిన సంఖ్యలను ఇప్పటికీ నిజాలని నమ్ముతున్నారు.

సిగ్గుపడే ఈ పరిస్థితి ఇంకా దిగజారింది. 1990లలో ఒక ముఖ్యమైన మార్పు చోటు చేసుకుంది, సోవియట్ యూనియన్ లోనే సోల్జెనిత్సిన్, యాండ్రీ సకరోవ్, తయు మెద్వెదేవ్ వంటి విమర్శకుల కల్పిత గాధలకు మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు.  గోర్బచేవ్ నాయకత్వంలో తెరచిన కొత్త ప్రసార మాధ్యమంలో సోషలిజానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిదానినీ సానుకూలంగా ప్రశంసించారు. ఇది దురదృష్టకరమైన ఫలితాలను ఇచ్చింది. సోషలిజం కారణంగా చనిపోయారని లేదా జైళ్ళ పాలైనారని చెబుతున్న వారి సంఖ్య కనీ వినీ ఎరుగని రీతిలో అనూహ్యంగా పెరిగిపోయింది. వీరందరినీ కమ్యూనిస్ట్ బాధితులు అనే ఒకే సమూహం లో ఇప్పుడు కలిపివేశారు.

Edit with WPS Office

గోర్బచేవ్ యొక్క నూతన స్వేచ్ఛా ప్రసార మాధ్యమం యొక్క ఉన్మాదం కాంక్వెస్ట్, సోల్జెనిత్సిన్ల అబద్ధాలను ప్రముఖంగా ముందుకు తెచ్చింది. అదే సమయంలో స్వేచ్ఛా ప్రసార మాధ్యమం యొక్క డిమాండు అయిన చారిత్రిక పరిశోధన కొరకు కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ రహస్య పత్రాల పురాతన భాండాగారాన్ని తెరిచాడు. ఈ చిక్కుబడిన కథలో, నిజాలపై వెలుగును ప్రదర్శించే వాస్తవాలను ఈ పురాతన పత్రాలలో కనుగొనే అవకాశం ఉన్నందున పాక్షికంగానూ, అంత కంటే ముఖ్యంగా సోవియట్ యూనియన్ లో చంపబడిన, జైళ్ళ పాలైన ప్రజల సంఖ్య విషయంలో ఇంతకాలంగా ఊహాగానం చేస్తున్న ప్రతిఒక్కరూ, వారు ఒక్క మారు పురాతన పాత్ర భాండాగారాన్నిఒక్క మారు తెరిస్తే తాము చెబుతున్న సంఖ్యల నిర్ధారణ జరుగుతుందని వాదిస్తున్నందునా, రెండు కారణాల రీత్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ రహస్య పత్రాల పురాతన భాండాగారాన్ని తెరవడం నిజంగా కేంద్ర సమస్య. చనిపోయిన, జైళ్ళపాలైన వారి సంఖ్యా విషయంలో ఊహాగానాలు చేసిన వారిలో కాంక్వెస్ట్, శకరోవ్, మెద్వెదేవ్ మరి ఇతరులందరూ ఇదీ సంగతి అన్నారు. కానీ పురాతన పాత్ర భాండాగారాన్ని తెరిచిన తరువాత, పరిశోధన నివేదికలు అసలు పత్రాల ఆధారంగా ప్రచురించడం ప్రారంభం కాగానే ఒక విచిత్రమైన విషయం జరిగింది. ఆకస్మికంగా గోర్బచేవ్ యొక్క ప్రసార మాధ్యమం మరియు చనిపోయిన, జైళ్ళపాలైన వారి సంఖ్యా విషయంలో ఊహాగానాలు చేస్తున్న వారూ ఆసక్తిని కోల్పోయారు.

1990 నుండి సైన్స్ జర్నళ్ళలో రావడం మొదలయిన కేంద్ర కమిటీ పురాతన పత్రాల భాండాగార పత్రాలపై రష్యన్ చరిత్రకారులు జేమ్స్ కోవ్, దౌగిన్, క్సెలెవెంజాక్ ల పరిశోధన పత్రాలకు ఎటువంటి గుర్తింపూ లేకుండా పోయింది. చారిత్రిక పరిశోధనల ఫలితాలను కలిగి ఉన్న నివేదికలు, స్వేచ్ఛా ప్రచార మాధ్యమం వారిచ్చిన చనిపోయిన లేదా జైళ్ళపాలైన వారి అతిశయోక్తితో కూడిన సంఖ్యలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. అందువల్ల వాటిలోని విషయాలను వాటిలో ప్రచురించలేదు. ఆ నివేదికలను అతి తక్కువ పాఠకులు ఉన్న , విస్తృత ప్రజానీకానికి ఎవరికీ తెలవని శాస్త్రీయ పరిశోధనల జనరళ్ళలో ప్రచురించారు. శాస్త్రీయ పరిశోధనల ఫలితాల నివేదికలు స్వేచ్ఛా ప్రచార మాధ్యమ ఉన్మాదంతో పోటీ పడలేక పోయాయి. అందువలన కాంక్వెస్ట్, సోల్జెనిత్సిన్ ల అబద్ధాలకు మాజీ సోవియట్ యూనియన్ లోని అనేక రంగాల జనాభా/ ప్రజల నుండి మద్దతు దొరికింది. పశ్చిమ దేశాలలో కూడా పత్రికలూ, టీవీ వార్తా ప్రసారాలు రష్యన్ పరిశోధకులు స్టాలిన్ యుగం లోని రష్యా యొక్క శిక్షా విధానంపై ఇచ్చిన నివేదికలకు పతాక శీర్షికలు ఇవ్వకుండా ఎందుకు నిలక్ష్యం చేశాయి?

## రష్యన్ పరిశోధనలు ఏమి చూపిస్తున్నాయి ?

సోవియట్ శిక్షా విధానంపై ఈ పరిశోధనా నివేదిక దాదాపు 9,000 పేజీల నిడివి కలిగి ఉంది. ఈ నివేదిక రచయితలు చాలామంది ఉన్నారు కానీ వారిలో రష్యన్ చరిత్రకారులు V.N. జేమ్స్ కోవ్, A.N. డౌగిన్, O.V. క్సెలేవిస్జుక్లు ప్రముఖులు. వారి రచనల ప్రచురణ 1990లో ప్రారంభమై 1993లో దాదాపు పూర్తిగా ప్రచురించారు. వివిధ పాశ్చాత్య దేశాల యొక్క పరిశోధకుల మధ్య సహకారం ఫలితంగా ఈ నివేదికలు పాశ్చాత్య దేశాలకు అందుబాటులోకి వచ్చాయి. 1993 ఫిబ్రవరిలో ఫ్రెంచి పత్రిక (జర్నల్) “ఐ’హిస్టరీ” (l'Histoire) లో ప్రచురించిన, ఫ్రెంచ్ శాస్త్రీయ పరిశోధనా కేంద్రం CNRSసెంటర్ నేషనల్ డి లా రీసర్చే సైంటిఫిక్యూ) యొక్క ప్రధాన పరిశోధకుడు నికొలస్ వెర్త్ రచన,

Edit with WPS Office

అమెరికా పత్రిక (జర్నల్) అమెరికన్ హిస్టారికల్ రివ్యూ లో ప్రచురించిన, CNRS పరిశోధకుడు G.T. రెట్టర్స్పోర్న్, రష్యన్ పరిశోధకుడు జెమ్స్ కోవ్ ల సహకారంతో రివర్సైడ్ లోని కాలిఫోర్నియా యూనివర్సిటీలోని ఆచార్యుడు ఆర్చి గెట్టీ రచనలు ప్రస్తుత రచయితకు సుపరిచితమైన రచనలు. ఈ విషయంపై పైన పేర్కొన్న రచయితలూ, లేదా అదే పరీక్షకుల బృందం లోని ఇతర పరిశోధకులు వ్రాసిన పుస్తకాలు ఇప్పుడు (వెలుగులోకి వస్తున్నాయి) ప్రచురణ అవుతున్నాయి. ఇంకా ముందుకు వెళ్ళే ముందు, భవిష్యత్తులో ఎటువంటి గందరగోళం తలెత్తకుండా ఉండేటందుకు ఈ పరిశోధనలలో పాల్గొన్న శాస్త్రవేత్తలలో ఎవరికీ సోషలిస్టు ప్రాపంచక దృక్పథం లేదని నేను స్పష్టం చేయదలచుకున్నాను. నిజానికి వారిలో చాలా మంది ప్రగతి నిరోధకులు. క్రింద లేవనెత్తిన విషయాలు “ఏదో ఒక విధమైన కమ్యూనిస్టు కుట్ర” లోని భాగమని పాఠకులు అనుకోవద్దనే ఉద్దేశంతో ఇదంతా చెబుతున్నాను. జరిగిందేమిటంటే కాంక్వెస్ట్, సోల్జెనిత్సిన్, మెద్వెదేవ్ వగైరాల అబద్ధాలను పైన పేర్కొన్న పరిశోధకులు పూర్తిగా బట్టబయలు చేశారు. వారు తమ వృత్తిపరమైన నైతికతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రచార ప్రయోజనాల కోసం అమ్ముడు పోవడానికి సిద్ధపడనందుననే వీరీవిధంగా చేశారు.

సోవియట్ వ్యవస్థ యొక్క శిక్షా స్మృతిపై వచ్చే అనేక సంశయాలకు ఈ పరిశోధనల ఫలితాలు జవాబు చెబుతాయి. మన విషయానికి వస్తే ఎంతో ఆసక్తిని కలిగించేది స్టాలిన్ యుగం, అక్కడే కారణం మనకు కనపడుతుంది. మనం చాలా నిర్దిష్టమైన అనేక ప్రశ్నలను మనం లేవనెత్తుతాము, “ఐ' హిస్టారియా” జర్నల్ లోనూ, “అమెరికన్ హిస్టారికల్ రివ్యూ” లోనూ మనం జవాబుల కొరకు వెతుకుతాము. సోవియట్ శిక్షాస్మృతి లోని కొన్ని ముఖ్యమైన అంశాలను చర్చలోకి తేవడానికి ఇదే ఉత్తమ మార్గం. ఆ ప్రశ్నలు ఈ విధంగా ఉన్నాయి:

సోవియట్ శిక్షాస్మృతి లో ఏమి ఉన్నది?

రాజకీయ, రాజకీయేతర ఖైదీలు అందరూ కలిసి ఎంతమంది ఉన్నారు?

నిర్బంధ శ్రామిక శిబిరాలలో ఎంతమంది చనిపోయారు?

1953కు ముందు సంవత్సరాలలో , ప్రత్యేకించి ప్రక్షాళనల సంవత్సరాల 1937-38లో ఎంతమందికి మరణ శిక్ష విధించారు?

సగటున ఎంతకాలం పాటు జైలు శిక్షలు విధించారు?

ఈ ఐదు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన తరువాత, సోవియట్ యూనియన్ లోని ఖైదీల, చావుల గురించి తరచుగా ప్రస్తావించిన రెండు సమూహాలు, 1930లలో దోషులుగా నిర్ధారించిన కులక్కులు(భూ స్వాములు, ధనిక రైతులు), 1936-38ల మధ్య దోషులుగా నిర్ధారించిన విప్లవ ప్రతీఘాత శక్తులకు విధించిన శిక్షలను గురించి మనం చర్చిద్దాము.

## శిక్షా స్మృతి లోని నిర్బంధ శ్రామిక శిబిరాలు

సోవియట్ శిక్షా వ్యవస్థ యొక్క స్వభావం పై ప్రశ్నతో మనం ప్రారంభిద్దాము. 1930 తరువాత సోవియట్ శిక్షా వ్యవస్థలో జైళ్ళు, నిర్బంధ శ్రామిక శిబిరాలు, శ్రామిక జనుల కాలనీలు గులగ్ లు, ప్రత్యేక బహిరంగ మండలాలు, జరిమానాలు చెల్లించవలసిన బాధ్యతలు అంతర్భాగం అయ్యాయి. రిమాండుకు తరలించిన వారిని వారు నిర్దోషులా, విడుదల చేయవచ్చునా లేక దోషులా, విచారణకు పంపవలేనా అనే దానిని నిర్ణయించడానికి దర్యాప్తు కొనసాగుతుండగా సాధారణంగా జైలుకు పంపేవారు. ఆరోపణకు గురై విచారణలో ఉన్న వ్యక్తి నిర్దోషి కావచ్చు ( విడుదల కావచ్చు) లేదా

Edit with WPS Office

నేరస్తుడు కావచ్చు. నేరస్తుడని నిర్ధారణ అయితే శిక్షించబడి జరిమానా చెల్లించవలసి రావచ్చు లేదా కొంత కాలం జైలు శిక్ష అనుభ వించ వలసి యుండవచ్చు, లేదా అసాధారణంగా కాల్చివేతకు గురి కావచ్చు. జరిమానా ఒక నిర్దిష్ట కాలానికి అతని వేతనంలో కొంత శాతంగా ఉంటుంది. జైలు శిక్ష విధించటం జరిగినప్పుడు అతను చేసిన నేరం యొక్క స్థాయినిబట్టి వివిధ రకాల జైళ్ళకు పంపుతారు.

తీవ్రమైన నేరాలకు (హత్యలు, దొంగతనాలు, మానభంగాలు, ఆర్థిక నేరాలు తదితరాలు) గాను శిక్ష పడిన వారిని, విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలకు గాను శిక్ష పడిన వారిలో అత్యధికులను నిర్బంధ శ్రామిక శిబిరాలు గులగ్ లకు పంపేవారు. 3 సంవత్సరాలకు పైగా శిక్ష పడిన ఇతర నేరస్తులను కూడా నిర్బంధ శ్రామిక శిబిరాలకు పంపవచ్చు. కొంతకాలం నిర్బంధ శ్రామిక శిబిరాలలో గడిపిన తరువాత ఒక ఖైదీని శ్రామికుల కాలనీకి గానీ లేదా ప్రత్యేక బహిరంగ మండలానికి గానీ పంపుతారు.

నిర్బంధ శ్రామిక శిబిరాలు ఖైదీలు సునిశిత పర్యవేక్షణలో పనిచేసే విస్తారమైన ప్రాంతాలు. సమాజంపై భారం కాకుండా ఉండటానికి వారు పని చెయ్యడం స్పష్టంగా అవసరం. పని చెయ్యకుండా ఉండే ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఎవ్వడూ లేడు. ఈ రోజులలో ఇది భయంకరమైన విషయమని ప్రజలు అనుకోవడం సాధ్యమే, కానీ అప్పుడు అనుసరించిన పద్ధతి ఇదే. 1940లో ఉనికిలో ఉన్న నిర్బంధ శ్రామిక శిబిరాల సంఖ్య 53.

అక్కడ 425 శ్రామిక జనుల కాలనీలు గులగ్ లు ఉండేవి. నిర్బంధ శ్రామిక శిబిరాలకన్నా ఇవి చాలా చిన్నవి, స్వేచ్ఛా పాలన, తక్కువ పర్యవేక్షణ కలవి. చిన్న చిన్న నేరాలు, రాజకీయ నేరాలు చేసిన తక్కువ జైలు శిక్ష పడిన ఖైదీలను వీటికి పంపేవారు. ఫాక్టరీలలో, పొలాలలో స్వేచ్ఛగా పని చేస్తూ పౌర సమాజంలో భాగంగా ఉండేవారు. చాలా సందర్భాలలో ఖైదీ తన శ్రమ వలన సంపాదించిన వేతనాలు మొత్తం అతనికే చెందేవి, ఈ విషయంలో ఇతర కార్మికులతో సమంగా వీరిని చూసేవారు.

ప్రత్యేక మండళ్ళు అన్నవి, వ్యవసాయ సమిష్టీకరణ సమయంలో ఆస్తులు స్వాధీనం చేసుకుని బహిష్కరించిన కులక్కుల కొరకు ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రాంతాలు. తక్కువనేరాలకు , లేదా రాజకీయ నేరాలకు పాల్పడిన ఇతరులను కూడా వీటిలోకి పంపేవారు.

90 లక్షలు కాదు 4,54,000 మాత్రమే

రెండవ ప్రశ్న ఎంతమంది రాజకీయ ఖైదీలు ఉన్నారు? ఎంతమంది సాధారణ ఖైదీలు ఉన్నారు? ఈ ప్రశ్నలో నిర్బంధ శ్రామిక శిబిరాలలో, శ్రామిక జనుల కాలనీలలో, జైళ్ళలో ఉన్న వారు కూడా ఉన్నారు. (శ్రామిక జనుల కాలనీలలో అత్యధికుల విషయంలో స్వేచ్ఛ పాక్షికంగానే కోల్పోతారనేది గమనంలో ఉంచుకోవాలి.) దిగువన ఇచ్చిన పట్టిక అమెరికన్ హిస్టారికల్ రివ్యూ లో ఇచ్చిన, కేంద్ర పరిపాలన ఆధ్వర్యంలో శిక్షా విధానం ఏకీకృతం అయి ఉన్న 1934 నుండి ప్రారంభించి 1953లో స్టాలిన్ చనిపోయే వరకు 20సంవత్సరాలకు సంబంధించిన సమాచారానని చూపుతుంది.

టేబుల్ – అమెరికా (చరిత్ర) చారిత్రక సమీక్ష

1934 - 1953 USSR నిర్బందిత జనాభా

Edit with WPS Office

| నిర్బందిత జనాభా జనవరి 1 | పని చేస్తున గులగ్ క్యాంపులు | విప్లవ ప్రతీఘాతకులు | విప్లవ ప్రతీఘాతకుల శాతం | చని పోయిన వారు | చని పోయిన వారి శాతం | విడుదల అయిన వారు | పారి-పోయిన వారు | గులగ్ శ్రామిక కాలనీలు | జైళ్ళు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1934 | 510,307 | 135,190 | 26.5 | 26,295 | 5.2 | 147,272 | 83,490 | 510,307 | | |
| 1935 | 725,438 | 118,256 | 16.3 | 28,328 | 3.9 | 211,035 | 67,493 | 240,259 | | 965,697 |
| 1936 | 839,406 | 105,849 | 12.6 | 20,595 | 2.5 | 369,544 | 58,313 | 457,088 | | 1,296,494 |
| 1937 | 820,881 | 104,826 | 12.8 | 25,376 | 3.1 | 364,437 | 58,264 | 375,488 | | 1,196,369 |
| 1938 | 996,367 | 185,324 | 18.6 | 90,546 | 9.1 | 279,966 | 32,033 | 885,203 | | 1,881,570 |
| 1939 | 1,317,195 | 454,432 | 34.5 | 50,502 | 3.8 | 223,622 | 12,333 | 355,243 | 350,538 | 2,022,976 |
| 1940 | 1,344,408 | 444,999 | 33.1 | 46,665 | 3.5 | 316,825 | 11,813 | 315,584 | 190,266 | 1,850,258 |
| 1941 | 1,500,524 | 420,293 | 28.7 | 100,997 | 6.7 | 624,276 | 10,592 | 429,205 | 487,739 | 2,417,468 |
| 1942 | 1,415,596 | 407,988 | 29.6 | 248,877 | 18.0 | 509,538 | 11,822 | 360,447 | 277,992 | 2,054,035 |
| 1943 | 983,974 | 345,397 | 35.6 | 166,967 | 17.0 | 336,135 | 6,242 | 500,208 | 235,313 | 1,719,495 |
| 1944 | 663,594 | 268,861 | 40.7 | 60,948 | 9.2 | 152,113 | 3,586 | 516,225 | 155,213 | 1,335,032 |
| 1945 | 715,506 | 283,351 | 41.2 | 43,848 | 6.1 | 336,750 | 2,196 | 745,171 | 279,969 | 1,740,646 |
| 1946 | 600,897 | 333,833 | 59.2 | 18,154 | 3.0 | 115,700 | 2,642 | 956,224 | 261,500 | 1,818,621 |
| 1947 | 808,839 | 427,653 | 54.3 | 35,668 | 4.4 | 194,886 | 3,779 | 912,794 | 306,163 | 2,027,796 |
| 1948 | 1,108,057 | 416,156 | 38.0 | 27,605 | 2.5 | 261,148 | 4,261 | 1,091,478 | 275,850 | 2,475,385 |
| 1949 | 1,216,361 | 420,696 | 34.9 | 15,739 | 1.3 | 178,449 | 2,583 | 1,140,324 | | 2,356,685 |
| 1950 | 1,416,300 | 578,912 | 22.7 | 14,703 | 1.0 | 216,210 | 2,577 | 1,145,051 | | 2,561,351 |
| 1951 | 1,533,767 | 475,976 | 31.0 | 15,587 | 1.0 | 254,269 | 2,318 | 994,379 | | 2,528,146 |
| 1952 | 1,711,202 | 480,766 | 28.1 | 10,604 | 0.6 | 329,446 | 1,253 | 793,312 | | 2,504,514 |
| 1953 | 1,727,970 | 465,256 | 26.9 | 5,825 | 0.3 | 937,352 | 785 | 740,554 | | 2,468,524 |

పైన ఇచ్చిన పట్టిక నుండి తీసుకోవలసి వరుస తీర్మానాలు ఉన్నాయి. దాని లోని సమాచారాన్ని రాబర్ట్ కాంక్వెస్ట్ ఇచ్చిన సమాచారంతో ప్రారంభించాలి. నిర్బంధ శ్రామిక శిబిరాలలో 90లక్షల మంది రాజకీయ ఖైదీలు ఉన్నారనీ, 1937-1939 ల మధ్య 30 లక్షల మంది ఇతరులు చనిపోయారని కాంక్వెస్ట్ వాదించాడు. కాంక్వెస్ట్ ఇక్కడ రాజకీయ ఖైదీల విషయం మాత్రమే మాట్లాడుతున్నాడని పాఠకుడు మర్చిపోవద్దు! వీరే కాక అక్కడ సాధారణ నేరస్తులు రాజకీయ ఖైదీల కన్నా ఎక్కువ సంఖ్యలో ఉన్నారనేది అతని వాదన! 1950లో కాంక్వెస్ట్ ప్రకారం 1 కోటి 20 లక్షల రాజకీయ ఖైదీలు ఉన్నారు! నిజమైన వాస్తవాలను చేతిలో ఉంచుకుని కాంక్వెస్ట్ ఎంతటి అబద్దాల కోరో మనం తక్షణమే చూడగలం. అతని గణాంకాలలో ఒక్కటి కూడా సత్యానికి కొంచెంగా కూడా అనుగుణంగా లేవు. 1939లో శిబిరాలు, కాలనీలు, జైళ్లు అన్నిటిలో కలిపి 20లక్షలకు దగ్గరగా ఖైదీలు ఉన్నారు. వీరిలో 4,54,000 మంది రాజకీయ నేరాలు చేశారు, కాంక్వెస్ట్ చెప్పినట్లు 90లక్షల మంది కాదు. 1937-1939 మధ్య నిర్బంధ శ్రామిక శిబిరాలలో కాంక్వెస్ట్ నొక్కి చెప్పినట్లు 30లక్షల మంది కాక 1 లక్షా 60వేల మంది చనిపోయారు. 1950లో 1 కోటి 20 లక్షల మంది ఖైదీలు కాక 5 లక్షల 78 వేల మంది రాజకీయ ఖైదీలు ఉన్నారు. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా మితవాదులు చేస్తున్న దుష్ప్రచారానికి ఈ నాటికి కూడా కాంక్వెస్ట్ ప్రధాన వనరుగా ఉన్నవిషయాన్ని పాఠకుడు మర్చిపోరాదు. మితవాద నకిలీ మేధావులలో కాంక్వెస్ట్ దేవుని వంటి వాడు. అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ ఉదాహరించిన గణాంకాలు, నిర్బంధ శ్రామిక శిబిరాలలో 6 కోట్ల మంది చనిపోయారు అనే దానిపై వ్యాఖ్య ఏదీ చెయ్యనవసరం లేదు. అటువంటి ఆరోపణ యొక్క అసంబద్ధత స్పష్టంగా కనిపిస్తున్నది.

మనకు మనంగా గులగ్ లకు సంబంధించిన గణాంకాలను నిర్దిష్టంగా విశ్లేషించడానికి అనువుగా మనం ఇప్పుడు ఈ మోసగాళ్ళను వదిలివేద్దాం. మనం అడగవలసిన మొదటి ప్రశ్న శిక్షా వ్యవస్థలో చిక్కుకున్న ప్రజల నిజ పరిమాణం పట్ల మనం ఏ అభిప్రాయం కలిగి ఉండాలి అని? ఖైదీల 25 లక్షల సంఖ్యకు అర్ధం ఏమిటి? ప్రతి

Edit with WPS Office

వ్యక్తికీ అతనికి జీవిత కాలం అంతా అవసరాలను తీర్చే విధంగా ఇంకా సమాజం అభివృద్ధి చెందలేదనే దానికి జైలులో పెట్టిన ప్రతి వ్యక్తీ సజీవ నిదర్శనం. ఈ దృష్టి కోణంలో చూసినప్పుడు 25 లక్షల ఖైదీల సంఖ్య సమాజంపై విమర్శకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

## అంతర్గత మరియు బాహ్య ప్రమాదం

శిక్షా వ్యవస్థలో చిక్కుకు పోయిన ప్రజల సంఖ్యను మనం సరిగ్గా వివరించాలి. సోవియట్ యూనియన్ ఇటీవలనే భూస్వామ్య వ్యవస్థను కూల దోసిన దేశం. దాని మానవ హక్కుల విషయంలో దాని వారసత్వం తరచుగా సమాజంపై భారం. జారుల పొగడ్తలతో నిండిన పురాతన వ్యవస్థలో కార్మికులను తీవ్రమైన పేదరికంలోకి నెట్టారు, మానవ జీవితానికి విలువే లేదు. దోపిడీ మరియు హింసాత్మక నేరాలకు ఎటువంటి నియంత్రణా లేని హింసాత్మక శిక్షలు వేసేవారు. రాచరికానికి వ్యతిరేకంగా జరిగే తిరుగుబాట్లు సాధారణంగా నరసంహారం, మరణ శిక్షలు, దీర్ఘకాలిక జైలు శిక్షలతో ముగిసేవి. ఈ సామాజిక సంబంధాలు, వాటిని వెన్నంటి వచ్చే మానసిక అలవాట్లు, మారటానికి చాలా కాలం తీసుకుంటాయి. సోవియట్ సమాజ ఆభివృద్ధిక్రమం లోనూ, అలాగే నేరస్తుల పట్ల దాని వైఖరి లోనూ ఇది ప్రభావం చూపింది అనేది వాస్తవం.

పరిగణన లోకి తీసుకోవలసిన మరొక అంశం ఏమిటంటే 1930ల లో దాదాపు 16 నుండి 17 కోట్ల జనాభా గల సోవియట్ యూనియన్ కు విదేశీ ప్రభుత్వాల నుండి తీవ్ర ప్రమాదం పొంచి ఉంది. 1930లలో యూరపులో చోటు చేసుకున్న రాజకీయ పెను మార్పుల కారణంగా నాజీ జర్మనీ వైపు నుండి పెద్ద యుద్ధ ముప్పు ఉన్నది, ఇది స్లావ్ ప్రజల మనుగడకే ముప్పు, పాశ్చాత్య కూటమి కూడా జోక్యం చేసుకోవాలని ఆశలు పెట్టుకుంది. ఈ పరిస్థితిని 1931లో స్టాలిన్ ఈ విధంగా సమీక్షించాడు: " అభివృద్ధి చెందిన దేశాల కన్నా మనం 50 నుండి 100 సంవత్సరాలు వెనుకబడి ఉన్నాము. ఈ అంతరాన్ని మనం 10 సంవత్సరాలలో పూరించాలి. మనం అది చెయ్యనన్నా చేయాలి లేదా తుడిచిపెట్టుకు పోవాలి." 10 సంవత్సరాల తరువాత 1941, జూన్ 22న నాజీ జర్మనీ మరియు దాని మిత్ర దేశాలచే సోవియట్ యూనియన్ ఆక్రమణకు గురయ్యింది. నాజీల నుండి రానున్న యుద్ధాన్ని ఎదుర్కొనడానికి రక్షణసన్నాహాలకు తన వనరులలోని ప్రధాన భాగాన్ని అంకితం చేసినప్పుడు, 1930-1940 శతాబ్దంలో సోవియట్ సమాజం బలవంతంగా గొప్ప ప్రయత్నం చేయవలసి వచ్చింది. వ్యక్తిగత ప్రయోజనాలకు తక్కువ ఉత్పత్తి చేస్తూ ఈ కారణంగా ప్రజలు చాలా కష్టపడ్డారు. 7గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడాన్ని 1937లో విరమించుకున్నారు, 1939లో ప్రతి ఆదివారం పనిదినం అయ్యింది. రెండు దశాబ్దాల పాటు (1930లు, 1940లు) సమాజాభివృద్ధిపై యుద్ధమనే కత్తి మెడపై వేళ్ళాడుతున్నప్పుడు, యుద్ధంలో సగం దేశాన్ని బూడిద కుప్పగా మారిన, రెండున్నర కోట్ల మంది ప్రజలు చనిపోయిన ఇటువంటి క్లిష్ట కాలంలో, జీవితం తమకు అందించలేని వాటిని తమకు తాము పొందడానికి ప్రజలు ప్రయత్నించినప్పుడు, నేరాలు పెరుగుతాయి.

ఇటువంటి అత్యంత క్లిష్ట కాలంలో సోవియట్ యూనియన్ లోని జిల్లాలో 25లక్షల మంది ఉన్నారు, అంటే వయోజనులలో 2.4%. ఈ సంఖ్యను మనం ఎలా అంచనా వెయ్యాలి? చాలా ఎక్కువనా? లేదా తక్కువనా? పోల్చి చూద్దాం.

Edit with WPS Office

## అమెరికాలో ఇంకా ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు

ఉదాహరణకు 25 కోట్ల 20లక్షల నివాసులు (1996లో) ఉన్న, ప్రపంచ వనరులలో 60% వినియోగించుకుంటున్న, ప్రపంచం లోనే అత్యంత ధనవంతమైన అమెరికా సంయుక్త రాష్ట్రాలలో జైళ్ళలో ఎంతమంది ప్రజలు ఉన్నారు? యుద్ధ భయం లేని, ఆర్థిక స్థిరత్వానికి భంగం కలిగించే లోతైన సామాజిక మార్పులులేని అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పరిస్థితి ఎలాఉంది.

1997, ఆగస్టులో వార్తాపత్రికలలో వచ్చిన ఒక చిన్న వార్తలో FLT-AP వార్తా సంస్థ(న్యూస్ ఏజన్సీ) 55లక్షల మంది అమెరికాలోని జైళ్ళ వ్యవస్థలో ఉన్నట్లు గతంలో ఎన్నడూ జరగలేదని (వ్రాసింది) నివేదించింది. ఇది 1995 నుండి 2 లక్షల పెరుగుదలను సూచిస్తున్నది, అంటే దీనర్ధం అమెరికా లోని నేరస్తుల సంఖ్య దాని వయోజనులలో 2.8% తో సమానం. ఉత్తర అమెరికా లోని న్యాయ శాఖలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం అందుబాటులో ఉంది. నేటి అమెరికాలో శిక్షలు అనుభవిస్తున్న వారి సంఖ్య సోవియట్ యూనియన్ లో శిక్షలు అనుభవించిన నేరస్తుల గరిష్ట సంఖ్య కన్నా 30 లక్షలు ఎక్కువ! సోవియట్ యూనియన్ లో తమ నేరాలకు జైళ్ళలో ఉన్న నేరస్తుల సంఖ్య గరిష్టంగా దాని వయోజనులలో 2.4% గా ఉండేది, కాని అమెరికాలో ఇది 2.8%గా ఉంది, ఇంకా పెరుగుతున్నది. 1998, జనవరి 18న అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం 1997లో అమెరికాలో జైళ్ళలో ఉన్న శిక్షకు గురైన వారి సంఖ్య 96,100 పెరిగింది.

సోవియట్ నిర్బంధ శ్రామిక శిబిరాలకు సంబంధించినంతవరకు, ప్రభుత్వం కఠినంగా ఉన్నదనీ, ఖైదీల కు కష్టంగా ఉండేదనడం వాస్తవం. కానీ నేడు హింస, మాదక ద్రవ్యాల వాడకం, వ్యభిచారం, లైంగిక బానిసత్వం (సంవత్సరానికి 2, 90,000 మానభంగాలు అమెరికా జైళ్ళలో జరుగుతున్నాయి) వంటినేరాలతో పండి పోయిన అమెరికాలోని జైళ్ళలోని పరిస్థితి ఎలా ఉంది? అమెరికా జైళ్ళలో ఎవరూ సురక్షితంగా ఉన్నామని భావించడం లేదు! గతంలో ఎప్పటికన్నా భాగ్యవంతంగా ఉన్న నేటి సమాజంలో పరిస్థితి ఇది!

## ఔషధాలు దొరకక పోవడం – ఒక ముఖ్యమైన అంశం

మనం ఇప్పుడు అడిగిన మూడవ ప్రశ్నకు స్పందిద్దాం. నిర్బంధ శ్రామిక శిబిరాలలో ఎంతమంది చనిపోయారు? ఈ సంఖ్య 1934లో ఉన్న 5.2% నుండి 1953లో 0.3% కు సంవత్సరం నుండి సంవత్సరానికి మారిపోయింది. మొత్తం సమాజం లోనే వనరుల కొరత వలన ప్రత్యేకించి అంటూ రోగాలను నివారించడానికి  ఔషధాల కొరత, నిర్బంధ శ్రామిక శిబిరాలలో చావులకు కారణం. ఈ సమస్య నిర్బంధ శ్రామిక శిబిరాలకు మాత్రమే పరిమితమై లేదు, ఇది మొత్తం సోవియట్ సమాజం లోనూ, ప్రపంచం లోని అత్యధిక దేశాల లోనూ ఉన్న సమస్య. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఒక మారు యాంటీ బయోటిక్స్ ను కనుగొని,  వాటిని సాధారణ వినియోగం లోకి తీసుకు వచ్చినాక, పరిస్థితిలో విప్లవాత్మక మార్పు వచ్చింది. నాజీ అనాగరికులు సోవియట్ పౌరులందరిపైనా కఠినమైన జీవన పరిస్థితులు రుద్దిన యుద్ధ కాలం (సంవత్సరాలు) నిజానికి అత్యంత చెడ్డ కాలం (సంవత్సరాలు). ఆ నాలుగు సంవత్సరాలలో 5లక్షలకు పైగా ప్రజలు నిర్బంధ శ్రామిక శిబిరాలలో చనిపోయారు. మన పరిశీలన లో ఉన్న 20 సంవత్సరాల కాలం అంతటిలోనూ మొత్తం చనిపోయిన వారి సంఖ్యలో ఇవి సగం కన్నా

Edit with WPS Office

ఎక్కువ. ఇదే యుద్ధ కాలంలో స్వేచ్ఛగా ఉన్న ప్రజలలో 2కోట్ల 50లక్షల మంది ప్రజలు చనిపోయిన విషయాన్ని మనంమరచిపోవద్దు. 1950లో సోవియట్ యూనియన్ లో పరిస్థితులు మెరుగైన తరువాత, యాంటీబయోటిక్స్ వినియోగం లోకి వచ్చిన తరువాత జైళ్ళలో ఉండగా చనిపోతున్న ప్రజల సంఖ్యా 0.3% నికి పడి పోయింది.

మనం ఇప్పుడు అడిగిన నాల్గవ ప్రశ్న వైపు దృష్టి సారిద్దాం. 1953కు ముందు, ప్రత్యేకించి 1937-38ల ప్రక్షాళనల సమయంలో ఎంతమందికి మరణశిక్ష విధించారు? బోల్షివిక్కులు 1కోటి 20లక్షల మంది రాజకీయ ఖైదీలను నిర్బంధ శ్రామిక శిబిరాలలో 1930 మరియు 1953 ల మధ్య చంపారనే కాంక్వెస్ట్ వాదనను మనం ఇప్పటికే గమనించాం. వీరిలో 10లక్షల మందిని 1937-38లలో చంపారని ఊహ. సోల్జెనిత్సిన్ చెప్పే సంఖ్యలో కోట్ల మంది ఖైదీలు నిర్బంధ శ్రామిక శిబిరాలలో చనిపోయారు,వీరిలో 30 లక్షల మంది 1937-38లలోనే చనిపోయారు. ఇదంతా అతని ఊహాగానం. సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా చేసిన నీచమైన దుష్ప్రచారంలో ఈ సంఖ్యలను ఇంకా పెద్దవి చేసి ఉదాహరించారు. ఉదాహరణకు రష్యన్ శతునోవస్కీ 1937-38 ప్రక్షాలనలలో 70లక్షల మంది చనిపోయారని ఉదహరించారు.

ఏదిఏమైనా సోవియట్ పురాతన పత్ర భాండాగారముల నుండి ఇప్పుడు వెలువడుతున్న పత్రాలు మరో విధమైన చరిత్రను వెల్లడిస్తున్నాయి. మరణశిక్ష విధించిన సంఖ్యను వివిధ పురాతన పత్ర భాండాగారముల నుండి పొందవలసి ఉన్న విషయం, షుమారైన సంఖ్యకు రావడానికి పరిశోధకులు ఈ వివిధ పురాతన పత్ర భాండాగారముల నుండి సమాచారాన్ని సేకరించవలసి ఉందని, ఈ క్రమంలో రెండుమార్లు లెక్కించే ప్రమాదం ఉందనీ ఆ విధంగా వాస్తవ  సంఖ్య కన్నా ఎక్కువ సంఖ్యను ఇచ్చే ప్రమాదం ఉందని ముందే చెప్పటం అవసరం.  పాత సోవియట్ ఆర్కైవ్ల బాధ్యతను స్వీకరించడానికి ఎలెస్తిన్ నియమించిన డిమిత్రీ వోల్కొగోనోవ్ ప్రకారం 1936,అక్టోబరు 1న మరియు 1938, సెప్టెంబరు 30న సైనిక ట్రిబ్యునల్ 30,514మందికి మరణ శిక్ష విధించింది. మరొక సమాచారం KGB నుండి వచ్చింది. 1990, ఫిబ్రవరిలో పత్రికలకు విడుదల చేసిన సమాచారం ప్రకారం 1930 నుండి 1953 వరకు 23 సంవత్సరాల కాలంలో విప్లవానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గాను 7,86,098 మందికి మరణశిక్ష విధించారు. KGB సమాచారం ప్రకారం వీరిలో 1937-38 ల మధ్య మరణశిక్షకు గురైన వారే  6,81, 692మంది ఉన్నారు. KGB వారి ఈ గణాంకాలను రెండుమార్లు సరి చూడడం సాధ్యం కాదు కానీ ఈ చివరి సంఖ్య అనుమానాస్పదంగా ఉన్నది. ప్రస్తుత పెట్టుబడిదారీ అనుకూల KGB, సోషలిస్టు అనుకూల KGB వారి సరైన సమాచారాన్ని మనకు ఇవ్వటం సాధ్యమేనా? ఏది ఏమైనా, గత 23 సంవత్సరాల కాలంలో మరణశిక్షకు గురైనట్లు చెపుతున్న వారిలో సాధారణ నేరస్తులూ, విప్లవ ప్రతీఘాత తిరుగుబాటు దారులూ కూడా ఉన్నారా లేక  1990, ఫిబ్రవరి పత్రికా ప్రకటనలో పెట్టుబడిదారీ అనుకూల KGB ఆరోపించినట్లు విప్లవ ప్రతీఘాత తిరుగుబాటు దారులు ఒక్కరే ఉన్నారా అనేది గణాంకాలు ధ్రువీకరించాయా లేదా అనేది పరిశీలించవలసే ఉంది. మరణశిక్షకు గురైన సాధారణ నేరస్తులూ, విప్లవ ప్రతీఘాత తిరుగుబాటు దారులూ రమారమి సమానంగా ఉన్నారనే నిర్ధారణకు  పురాతన పాత్ర భాండాగారాల పత్రాలు కూడా  మొగ్గు చూపుతున్నాయి.

1937-38లలో మరణశిక్షకు గురైన వారు పాశ్చాత్య ప్రచారకులు  వాదించినట్లు అనేక లక్షల మంది కాక , లక్షకు దగ్గరగా ఉన్నారనే నిర్ధారణకు దీని నుండి మనం రావచ్చు.

Edit with WPS Office

సోవియట్ యూనియన్లో మరణశిక్ష పడినవారినందరినీ నిజానికి కాల్చివేయలేదనే విషయం గమనంలో ఉంచుకోవడం కూడా అవసరం. మరణశిక్ష ఎక్కువ భాగం నిర్బంధ శ్రామిక శిబిరాలలో నిర్బంధం గా మార్చారు. సాధారణ నేరస్తులనూ, విప్లవ ప్రతీఘాత తిరుగుబాటు దార్లనూ విడి విడిగా గుర్తించటం కూడా ముఖ్యం. మరణశిక్ష విధించిన వారిలో చాలామంది హత్యా, మానభంగం వంటి హింసాత్మక నేరాలకు పాల్పడ్డారు. 60 సంవత్సరాల క్రితం అనేక దేశాలలో ఇటువంటి నేరాలకు మరణశిక్ష విధించేవారు.

5వ ప్రశ్న: సగటు జైలు శిక్ష కాలం నిడివి ఎంత? పాశ్చాత్య ప్రచారంలో జైలు శిక్ష కాలం నిడివి అత్యంత భయంకరమైన పుకారు-వ్యాప్తికి సంబంధించిన అంశం. సోవియట్ యూనియన్ లో శిక్షకు గురైనవాడు అంటే ముగింపులేని జైలు శిక్ష అనుభవించటం, జైలుకి వెళ్ళినవారు ఎవ్వరూ మరలా బయటకు రారు అనేది సాధారణ అభిప్రాయం. ఇది పూర్తిగా అబద్ధం. స్టాలిన్ యుగంలో జైలుకి వెళ్లినవారికి విధించిన శిక్షా కాలం ఎక్కువలో ఎక్కువగా 5 సంవత్సరాల జైలు శిక్ష మాత్రమే.

అమెరికన్ హిస్టారికల్ రివ్యూ లో ప్రచురించిన గణాంకాలు అసలు నిజాలను బయటపెట్టాయి. రష్యన్ సమాఖ్య లోని సాధారణ ఖైదీలకు ఈ దిగువ విధంగా శిక్షలు విధించారు: 5 సంవత్సరాల వరకు శిక్ష పడిన వారు 82.4%; 5 నుండి 10 సంవత్సరాల లోపు శిక్ష పడిన వారు 17.6%. 1937కి ముందు గరిష్ట జైలు శిక్షా కాలం 10 సంవత్సరాలు మాత్రమే. సోవియట్ యూనియన్ లోని సాధారణ సివిల్ కోర్టులలో విచారించిన రాజకీయ నేరస్తులకు ఈ దిగువ విధంగా శిక్షలు విధించారు: 5 సంవత్సరాల వరకు శిక్ష పడిన వారు 44.2%; 5 నుండి 10 సంవత్సరాల లోపు శిక్ష పడిన వారు 50.7%.దీర్ఘ కాలిక శిక్షలు విధించిన గులగ్ నిర్బంధ శ్రామిక శిబిరాలలో శిక్షకు గురైన వారి విషయంలో 5 సంవత్సరాల వరకు శిక్ష పడిన వారు 56.8%; 5 నుండి 10 సంవత్సరాల లోపు శిక్ష పడిన వారు 42.2%; 1% మాత్రమే 10 సంవత్సరాలకన్నా ఎక్కువ శిక్ష విధించారని గణాంకాలు చూపుతున్నాయి.

1939 కి సంబంధించి సోవియట్ కోర్టులు రూపొందించిన గణాంకాలు మన వద్ద ఉన్నాయి. జైలు శిక్షల పంపిణీ ఈ విధంగా ఉంది. 5 సంవత్సరాల వరకు శిక్ష పడిన వారు 95.9%; 5 నుండి 10 సంవత్సరాల లోపు శిక్ష పడిన వారు 4%; 0.1% మాత్రమే 10 సంవత్సరాలకన్నా ఎక్కువ శిక్ష అనుభవించారు.

సోవియట్ యూనియన్ లోని జైలు శిక్ష శాశ్వతతత్వం గురించిన కథనాలు
సోషలిజాన్ని ఎదుర్కొనడానికి పాశ్చాత్య దేశాలు కల్పించినవే.

# సోవియట్ యూనియన్ గురించి చెప్పిన అబద్ధాలు

## పరిశోధనల నివేదికలపై ఒక సంక్షిప్త చర్చ

రష్యన్ చరిత్ర పరిశోధకులు నిర్వహించిన పరిశోధనలు పెట్టుబడిదారీ ప్రపంచమంతటా స్కూళ్ళ లోనూ , యూనివర్సిటీల లోనూ గత 50 సంవత్సరాలుగా బోధించిన దానికి పూర్తిగా వ్యతిరేకమైన నిజాలను వెల్లడిస్తున్నాయి. ఈ ప్రచ్ఛన్నయుద్ధ 50సంవత్సరాలలో అనేక తరాలు, సోవియట్ యూనియన్ గురించిన అబద్ధాల నే తెలుసుకున్నారు. ఇది చాలా మందిపై బలమైన ముద్ర వేసింది. ఫ్రెంచి, అమెరికన్ పరిశోధనల నివేదికలలో కూడా ఈ వాస్తవం నిరూపితం అయ్యింది. ఈ నివేదికలలో శిక్షకు గురైన, చనిపోయిన వారి సమాచారాన్ని, గణాంకాలను, పట్టికలను

Edit with WPS Office

పునర్ముద్రించారు. ఈ గణాంకాలు తీవ్రమైన చర్చనీయాంశం. దోషులుగా నిర్ధారణ అయినవారు చేసిన నేరాలు ఎప్పుడూ ఆసక్తిని కలిగించలేదనే విషయం గుర్తించవలసిన అతి ముఖ్యమైన విషయం. పెట్టుబడిదారీ రాజకీయ ప్రచారకులు, సోవియట్ యూనియన్ లోని ఖైదీలను ఎల్లప్పుడూ నిర్దోషులుగానే ప్రచారం చేసారు, పరిశోధకులు ఈ ఊహాగానాన్ని ప్రశ్నించకుండానే స్వీకరించారు. పరిశోధకులు తమ గణాంకవివరాల ఆధారంగా జరిగిన సంఘటనలపై తమ వ్యాఖ్యానాలు చేసేటప్పుడు వారి బూర్జువా భావజాలం తెరపైకి వస్తుంది. ఇది కొన్ని సందర్భాలలో భయానక ఫలితాలను ఇస్తుంది. సోవియట్ శిక్షా వ్యవస్థ క్రింద శిక్షకుగురైన వారిని అమాయక బాధితులుగా పరిగణించేవారు, కాని వాస్తవం ఏమిటంటే వారిలో అత్యధికులు దొంగలు, హంతకులు, మానభంగాలు చేసినవారు వగైరా. ఈ తరహా నేరాలను యూరపులోనో, అమెరికాలోనో చేస్తే పత్రికలు వారిని ఎప్పుడూ అమాయకులుగా పరిగణించేవి కాదు. కాని ఈ నేరాలను సోవియట్ యూనియన్ లో చేసినందున వీటిని భిన్నంగా పరిగణించారు. కానీ హంతకులను, మానభంగాలను చేసిన వారిని అనేక మార్లు అమాయకులని పిలవటం నీచమైన ఆట. సోవియట్ శిక్షా స్వరూపం విషయంలో అలా వ్యవహరించటం సాధ్యం కాకపోయినా కనీసం ఈ విధమైన నేరాలు చేసిన వారిని శిక్షించే యోగ్యతా విషయంలోనైనా, న్యాయం గురించి వ్యాఖ్యానించేటప్పుడు ఈ రకమైన నేరాలకు పాల్పడిన వ్యక్తులను శిక్షించే యోగ్యత గురించి మాట్లాడే సమయం లోనైనా కనీసం కొంత ఇంగిత జ్ఞానం ప్రదర్శించాల్సిన అవసరం ఉంది.

## భూస్వాములు (ధనిక రైతులు) మరియు ప్రతీఘాత విప్లవం

విప్లవ ప్రతీఘాతకుల విషయంలో, వారిపై ఆరోపించిన నేరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈ అంశం యొక్క ప్రాముఖ్యతను వివరించటానికి రెండు ఉదాహరణలను ఇద్దాము. 1930ల ప్రారంభంలో శిక్షకు గురైన భూస్వాములు(ధనిక రైతులు)మొదటి ఉదాహరణ, 1936-38లలో శిక్షించిన విప్లవ-ప్రతీఘాత కుట్రదారులు రెండవ ఉదాహరణ. భూస్వాముల వ్యవహారాలకు సంబంధించినంతవరకు పరిశోధనా నివేదికల ప్రకారం అక్కడ 3,81,000 ధనిక రైతుల కుటుంబాలు ఉన్నాయి అంటే దాదాపు 18లక్షల మంది బహిష్కరణకు గురైన ప్రజలు ఉన్నారు. వీరిలో చాలా కొద్దిమందికి నిర్బంధ శ్రామిక శిబిరాలలోనో లేదా కాలనీలలోనో తీవ్రమైన శిక్షలు విధించారు. కానీ వీరికి ఈ శిక్షలు విధించటానికి కారణాలు ఏమిటి?

రష్యన్ ధనిక రైతులు, కులక్కులు వందల సంవత్సరాల పాటు పేద రైతులను అంతులేని అణచివేతకు, హద్దులులేని దోపిడీకి గురిచేశారు. 1927లో ఉన్న 12కోట్ల రైతాంగంలో ఒక కోటి మంది సుఖప్రదమైన జీవితం గడిపారు, మిగిలిన 11కోట్ల పేదలు దుర్భర దారిద్య్రంలో జీవించారు. విప్లవానికి ముందు వారు తీవ్రమైన పేదరికంలో జీవించారు. పేదరైతుల శ్రమకు చాలా తక్కువ ప్రతిఫలం చెల్లించటం వలననే సంపద పోగయ్యింది. కలిసికట్టుగా పేద రైతాంగం సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో చేరటంతో ధనిక రైతుల సంపద యొక్క ప్రధాన వనరు మాయమై పోయింది. కాని ధనిక రైతులు వదిలిపెట్టలేదు. వారు కరువు పరిస్థితిని ఉపయోగించుకొని దోపిడీ చేసే ప్రయత్నం చేశారు. ధనిక రైతుల సాయుధ సమూహాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలపై దాడులు చేశాయి, పేద రైతులనూ పార్టీ కార్యకర్తలనూ చంపారు, పంటలు తగలబెట్టారు, పనిలో వినియోగించే జంతువులను చంపివేశారు. పేద రైతాంగంలో ఆకలి చావులను పెంచడం

Edit with WPS Office

ద్వారా ధనిక రైతులు పేదరికాన్ని శాశ్వితం చెయ్యటానికి, తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. జరిగిన ఘటనలు ఈ హంతకులు ఊహించినవి కావు. ఇప్పుడు పేద రైతాంగానికి విప్లవం నుండి మద్దతు ఉంది, ధనిక రైతులను ఓడించి, జిల్లాకు పంపి, దేశ బహిష్కరణ చేసి, నిర్బంధ శ్రామిక శిబిరాలలో శిక్ష అనుభవించేలాగా నిర్బంధించి, అది ధనిక రైతులకన్నా శక్తివంతమైనదానినని నిరూపించుకుంది.

1 కోటి ధనిక రైతులలో 18లక్షలమందిని శిక్షించడం కానీ, దేశం నుండి బహిష్కరించడం కానీ జరిగింది. సోవియట్ గ్రామీణ ప్రాంతాలలో ఇంత విస్తృత స్థాయిలో, 12 కోట్ల పాల్గొనగా జరిగిన వర్గపోరాట క్రమంలో కొంత అన్యాయం జరిగి ఉండవచ్చు. కానీ గౌరవ ప్రదమైన జీవితం కోసం, తమపిల్లలు ఆకలితో అలమటించకుండా ఉండేటందుకు, నిరక్షరాస్యులుగా మిగిలిపోకుండా ఉండేటందుకు, తగినంత నాగరికులుగా ప్రవర్తించేటందుకు, లేదా తమ న్యాయస్థానాలలో తగినంత దయ చూపనందుకు, అణచివేతకు గురైన పేదలను నిందించగలమా? వందల సంవత్సరాల పాటు నాగరికత సంతరించుకునే అవకాశం తిరస్కరించబడిన వారి వైపు నాగరికులుగా మారనందుకు వేలెత్తి చూపగలమా? ధనిక రైతు దోపిడీ దారులు ఎప్పుడు సంస్కారవంతంగా వ్యవహరించారో, లేదా ఏళ్ల తరబడి అంతం లేని దోపిడీ చేస్తున్నప్పుడు పేదలపట్ల ఎప్పుడు దయ చూపారో చెప్పగలరా?

## 1937 నాటి ప్రక్షాళనలు

మన రెండవ ఉదాహరణ, పార్టీలో, సైనిక బలగాలలో, ప్రభుత్వ యంత్రాంగంలో జరిగిన ప్రక్షాలనలను వెన్నంటి వచ్చిన, విప్లవ ప్రతీఘాత కుట్రదారులను 1936-38ల మధ్య విచారణ జరిపి శిక్షించిన దానికి రష్యన్ విప్లవ చరిత్రలోనే బీజాలు ఉన్నాయి. జారు ప్రభువులకు, రష్యన్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా విజయవంతంగా జరిగిన పోరాటంలో కోట్లాది మంది ప్రజలు పాల్గొన్నారు, వీరిలో చాలా మంది రష్యా కమ్యూనిస్టు పార్టీలో చేరారు. వీరందరిలో, దురదృష్టవశాత్తు కార్మిక వర్గం తరఫున, సోషలిజం కొరకు పోరాడటానికి కాక ఇతర కారణాల వలన చేరిన వారు కొందరున్నారు. కాని వర్గపోరాటం ఎటువంటిదంటే పార్టీలోకి కొత్తగా చేరిన మిలిటెంట్లను పరీక్షించడానికి సమయం కాని, అవకాశం కాని లేవు. తమని తాముగా సోషలిస్టులమని పిలుచుకున్న, బోల్షివిక్ పార్టీతో పోరాడిన ఇతర పార్టీల మిలిటెంట్లును కూడా కమ్యూనిస్టు పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కొత్త కార్యకర్తలలో చాలా మందికి బోల్షివిక్ పార్టీలోనూ, సైన్యం లోనూ, ప్రభుత్వ వ్యవస్థ లోనూ, పోరాటాలు జరపటంలో వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి కీలక పదవులను ఇచ్చారు. యువ సోషలిస్టు దేశానికి ఇవి చాలా కష్ట సమయాలు, కార్య కర్తల, లేదా చదవగలిగిన వారి కొరత చాలా ఎక్కువగా ఉంది. ఇది కార్యకర్తల నాణ్యత విషయంలో ఉదారంగా ఉండే విధంగా పార్టీని నెట్టింది. ఈ సమస్యల కారణంగా ఒకానొక సమయంలో, ఒక వైపున సోషలిస్టు సమాజ నిర్మాణానికి జరిగే పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలనే వారు, మరొక వైపున సోషలిజాన్ని నిర్మించటానికి పరిస్థితులు ఇంకా పరిపక్వానికి రాలేదని భావించి, సోషల్ డెమోక్రసీని ప్రతిపాదించిన వారుగా, పార్టీ రెండు శిబిరాలుగా చీలిపోయే విధంగా వైరుధ్యం తలెత్తింది. ఈ ఆలోచనకు మూలాలు 1917లో పార్టీలో చేరిన ట్రాట్స్కీలో ఉన్నాయి. సమయం గడిచేకొద్దీ బోల్షివిక్కులలో కొందరు ప్రముఖుల మద్దతును ట్రాట్స్కీ పొందగలిగాడు. విధానాన్ని అందించటంలో ఒక నిర్దిష్ట విధానాన్ని అందించిన అసలు బోల్షివిక్ ప్రణాళికకు వ్యతిరేకంగా ఈ ప్రతిపక్షం ఐక్యమై 1927, డిసెంబరు 27న ఓటింగ్ కు పట్టుపట్టింది. ఈ ఓటుకు ముందు కొన్ని

Edit with WPS Office

సంవత్సరాలపాటు పార్టీలో గొప్ప చర్చ జరిగింది, ఫలితం అందరికీ అనుమాన నివృతి చేసింది. పోలిన 7,25,000 ఓట్లలో ప్రతిపక్షానికి 6,000 ఓట్లు అంటే 1% కన్నా తక్కువ మంది పార్టీ కార్యకర్తలు ఐక్య ప్రతిపక్షాన్ని సమేధించారు.

ఈ ఓటింగు పర్యవసానంగా, ప్రతిపక్షం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేయటం ప్రారంభించగానే, ఐక్య ప్రతిపక్ష ప్రధాన నేతలను పార్టీ నుండి బహిష్కరించాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించింది. ప్రతి పక్ష కీలక నాయకుడు ట్రాట్స్కీని సోవియట్ యూనియన్ నుండి బహిష్కరించారు. ఈ ప్రతిపక్ష కథ అంతటితో ముగిసిపోలేదు. జినోవీవ్, కామెనేవ్, జవదోకినే ఆ తరువాత ఆత్మవిమర్శ చేసుకున్నారు. అనేక మంది ఇతర ప్రముఖ ట్రాట్స్కీయిస్టులు పయట్కోవ్, రాడెక్, ప్రెఒబ్రజన్స్కి, స్మిర్నోవ్ వంటివారు అదే విధంగా చేశారు. వారందరినీ మరోసారి పార్టీలో కార్యకర్తలుగా అంగీకరించారు. పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ వారందరూ తమ పదవులను చేపట్టారు. సోవియట్ యూనియన్ లో వర్గపోరాటం తీవ్రమైన ప్రతి సందర్భంలోనూ ప్రతిపక్ష నాయకులు ప్రతీఘాత విప్లవం వెనుక ఐక్యంగా నిలబడటంతో, కాలక్రమేణా ప్రతిపక్షం చేసుకున్న ఆత్మవిమర్శ నిజమైనది కాదని స్పష్టమయ్యింది. ప్రతిపక్ష వాదులలో ఎక్కువ మందిని పార్టీ నుండి బహిష్కరించారు, మరియు 1937-38 లో పరిస్థితి పూర్తిగా స్పష్టమవడానికి ముందు వారిని మరో రెండుసార్లు తిరిగి పార్టీలోకి చేర్చుకున్నారు.

## పారిశ్రామిక విధ్వంసం

కేంద్ర కమిటీ లోని అత్యంత ప్రముఖులలో ఒకడైన, లెనిన్ గ్రాడ్ పార్టీ అధ్యక్షుడు కామ్రేడ్ కిరోవ్ ను 1934 డిసెంబరులో హత్య చేయటంతో దర్యాప్తు ప్రారంభమైంది. హింసాత్మకంగా పార్టీ, ప్రభుత్వ నాయకత్వాన్ని స్వాధీనం చేసుకునేందుకు కుట్రకు సంసిద్ధం అవటానికి నిమగ్నమై ఉన్న ఒక రహస్య సంస్థ ఉనికిని అది కనుగొన్నది. 1927లో తాము ఒడి పోయిన రాజకీయ పోరాటాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే హింసాత్మక చర్యల ద్వారా ఇప్పుడు గెలవాలని వారు ఆశించారు. వారి ప్రధాన ఆయుధాలు పారిశ్రామిక విధ్వంసం, ఉగ్రవాదం, అవినీతి. ప్రతిపక్షాలకు ప్రధాన ప్రేరణ అయిన ట్రాట్స్కీ విదేశాలనుండి వారి కార్యకలాపాలకు నిర్దేశం చేశాడు. పారిశ్రామిక విధ్వంసం సోవియట్ ప్రభుత్వానికి భీకరమైన నష్టాలను కలిగించింది. ఉదాహరణకు మరమ్మతు చేయడానికి వీలు లేనంతగా ప్రధాన యంత్రాలు దెబ్బతిన్నాయి, గనులలోనూ, ఫ్యాక్టరీలలోనూ ఉత్పత్తిలో అంతులేని నష్టం జరిగింది,ఇదంతా తీవ్రమైన వ్యయానికి కారణమయ్యింది.

ఈ సమస్యను 1934లో వివరించిన వ్యక్తులలో ఒకరు సోవియట్ యూనియన్ లో పని చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న విదేశీ నిపుణులలో ఒకడైన అమెరికాకు చెందిన లిటిల్ పేజ్. 1927నుండి 1937వరకు 10 సంవత్సరాలు సోవియట్ యూనియన్ లోని గనుల పరిశ్రమలో, ప్రత్యేకించి బంగారు గనులలో లిటిల్ పేజ్ పనిచేశాడు. తన పుస్తకం “ఇన్ సెర్చ్ ఆఫ్ సోవియట్ గోల్డ్” (సోవియట్ బంగారం కోసం వెతుకులాట)లో అతనీ విధంగా వ్రాసాడు: “రష్యా లోని రాజకీయ ఎత్తుగడల యొక్క సున్నిత మైన అంశాల విషయంలో లో నేను వాటిని నివారించ గలిగినంత కాలం వాటిపై నేను ఆసక్తి చూపలేదు. కానీ నా కర్తవ్యాన్ని నేను నిర్వహించటానికి సోవియట్ పరిశ్రమలో ఏమి జరుగుతున్నది అనేది నేను అధ్యయనం చేయవలసివుంది. అసంతృప్తి చెందిన విప్లవ కమ్యునిస్టులు అతని ప్రమాదకరమైన శత్రువులు అని గుర్తించటంలో స్టాలిన్, అతని

Edit with WPS Office

సహచరులు చాలా ఆలస్యం చేసారని నేను గట్టిగా నమ్ముతున్నాను."

ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రణాళికలో భాగంగా ప్రధాన పరిశ్రమలలో విధ్వంసాన్ని సృష్టించే పెద్ద కుట్రకు నిర్దేశం విదేశాల నుండి జరుగుతున్నదనే ప్రభుత్వ ప్రకటనను తన వ్యక్తిగత అనుభవం ధృవీకరిస్తున్నదని కూడా లిటిల్ పేజ్ వ్రాశాడు. ఉరల్స్, ఖజకస్తాన్ల లోని రాగి, కాంస్య గనులలో పని చేస్తున్నప్పుడు, అప్పటికే దానిని గమనించ వలసిన అవసరం ఉందని 1931లోనే లిటిల్ పేజ్ భావించాడు. (ప్యూపిల్స్ వైస్ కమిస్సార్ ఆఫ్ హెవీ ఇండస్ట్రీ ) భారీ పరిశ్రమల ప్రజా ఉప మంత్రి అయిన పియట్కోవ యొక్క నిర్దేశకత్వంలో నడుస్తున్న పెద్ద రాగి/కాంస్య సముదాయంలో ఈ గనులు అంతర్భాగం. ఉత్పత్తి, కార్మికుల సంక్షేమానికి సంబంధించినంతవరకు ఈ గనులు విపత్కర పరిస్థితిలో ఉన్నాయి. రాగి/కాంస్య సముదాయం యొక్క ఉన్నత యాజమాన్యం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వ్యవస్తీకృత విధ్వంసం జరుగుతున్నదనే నిర్ధారణకు లిటిల్ పేజ్ వచ్చాడు.

ఈ ట్రాట్స్కీవాద ప్రతిపక్షానికి ఈ విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలకు అవసరమైన చెల్లింపులకు అవసరమైన ధనం ఎక్కడి నుండి అందిందో కూడా లిటిల్ పేజ్ పుస్తకం చెపుతుంది. రహస్య ప్రతిపక్షం యొక్క చాలామంది సభ్యులు తమ అధికారాన్ని ఉపయోగించి విదేశాలలోని కొన్ని ఫ్యాక్టరీల నుండి యంత్రాలను కొనడానికి అనుమతించే వారు. ఆమోదం పొందిన ఉత్పత్తుల నాణ్యత సోవియట్ యూనియన్ ప్రభుత్వం వాస్తవానికి చెల్లించిన వాటి నాణ్యత కంటే చాలా తక్కువ. విదేశీ ఉత్పత్తి దారులు ట్రాట్స్కీ యొక్క సంస్థలకు ఈ అటువంటి లావాదేవీలలోని మిగులు ధనాన్ని చెల్లించేవారు. దాని ఫలితంగా ట్రాట్స్కీ, మరియు సోవియట్ యూనియన్ లోని అతని సహచర కుట్రదారులు ఈ తయారీదారుల నుండి దిగుమతులను కొనసాగించేవారు.

## దొంగతనం మరియు అవినీతి

ఈ విధానాన్ని గనుల కోసం బెర్లిన్ లో పారిశ్రామిక లిఫ్టులు కొనే సందర్భంగా లిటిల్ పేజ్ గమనించాడు. లిఫ్టుల నాణ్యతను ధృవీకరించి , కొనుగోళ్లకు ఆమోదం తెలిపే బాధ్యతకల నిపుణునిగా లిటిల్ పేజ్ ఉన్న సోవియట్ ప్రతినిధి బృందానికి, పియట్ కోవ్ నాయకత్వం వహించాడు. సోవియట్ అవసరాలకు ఉపయోగపడని, తక్కువ నాణ్యత గల లిఫ్టుల కొనుగోళ్లలో మోసాన్ని లిటిల్ పేజ్ గమనించాడు. కానీ ఈ విషయాన్ని పియట్ కొవ్ మరి ఇతర సోవియట్ ప్రతినిధుల బృందానికి అతను నివేదించినప్పుడు, వారు ఈ వాస్తవాలను పట్టించుకోదలచుకోనట్లు, లిఫ్టుల కొనుగోళ్లను అతను ఆమోదించాలని తాము పట్టుబడుతున్నట్లుగా వారు నిర్లక్ష్యంగా అతనితో వ్యవహరించారు.లిటిల్ పేజ్ ఆవిధంగా చేయలేదు. అప్పుడు జరుగుతున్నది వ్యక్తిగత అవినీతి అనీ, ప్రతినిధుల బృందం లోని సభ్యులందరికీ లిఫ్టుల తయారీదారులు లంచమిచ్చారనీ ఆ సమయంలో అతను భావించాడు. కానీ 1937 విచారణలో ట్రాట్స్కీవాద ప్రతిపక్షంతో తనకు గల సంబంధాన్ని పియట్కోవ్ అంగీకరించిన తరువాత బెర్లిన్లో తాను గమనించింది వ్యక్తిగత స్థాయిలోని అవినీతికన్నా చాలా పెద్దది అనీ, ఈ అవినీతిలో ఇమిడి ఉన్న డబ్బు సోవియట్ యూనియన్లో ఉన్న ప్రతి పక్షానికి, విధ్వంసంతో సహా కార్యకలాపాలకు, టెర్రరిజానికి, లంచాలకు, ప్రచారానికి చెల్లింపులకై ఉద్దేశించినది అనే నిర్ధారణకు లిటిల్ పేజ్ వచ్చాడు.

సోషలిజానికి శత్రువులు విధ్వంసం సృష్టించడానికి , సోవియట్ యూనియన్ లోని సోషలిస్టు సమాజంపై వారు చేస్తున్న యుద్ధంలో వినియోగించడానికి వీలుగా, పాశ్చాత్య

Edit with WPS Office

పెట్టుబడిదారీ పత్రికా రంగం తీవ్రంగా అభిమానించిన జినోవీవ్, కామినేవ్, పియటాకోవ్ , రాడెక్, టామ్స్కీ, బుఖారిన్, మరి ఇతరులు సోవియట్ ప్రజలు, పార్టీ తమకిచ్చిన పదవులను, అధికారాన్ని ప్రభుత్వం నుండి డబ్బులను దొంగిలించడానికి ఉపయోగించారు.

## కుట్రకు ప్రణాళికలు

దొంగతనం, విధ్వంసం, అవినీతి వాటంతట అవే తీవ్రమైన నేరాలు, కానీ ప్రతిపక్ష కార్యకలాపాలు వాటికన్నా చాలా తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారు. తిరుగుబాటు ద్వారా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ లోని ప్రముఖ నాయకులను హత్య చేయటంతో ప్రారంభించి సోవియట్ నాయకత్వాన్నంతటినీ నిర్మూలించి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే ఆశయంతో ఒక విప్లవప్రతీఘాత కుట్ర చేశారు. సైన్యం వైపు తిరుగుబాటును కొందరు సైనిక జనరళ్ళ సమూహం మార్షల్ తుఖాచవస్కీ నేతృత్వంలో నిర్వహించబడుతుంది.

తనే ట్రాట్స్కీ వాది అయిన, స్టాలిన్ కు, సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా అనేక పుస్తకాలు వ్రాసిన ఐజాక్ డెయుత్సచేర్ ప్రకారం క్రెమ్లిన్ కు వ్యతిరేకంగా లెనిన్ గ్రాడ్, మాస్కో వంటి పెద్ద నగరాలలోని అతి ముఖ్యమైన దళాలు సైనిక చర్య ద్వారా తిరుగుబాటును ప్రారంభించాలి. డెయుత్సచేర్ ప్రకారం ఈ కుట్రకు, సైనిక రాజకీయ కమిస్సారియట్ అధిపతి గామర్నిక్, లెనిన్ గ్రాడ్ కమాండర్ జనరల్ యాకిర్, మాస్కో మిలటరీ అకాడమీ కమాండర్ జనరల్ ఉబోరేవిచ్, కావల్రీ కమాండర్ జనరల్ ప్రిమకోవ్ లతో కలిసి తుఖాచావస్కీ నాయకత్వం వహించాలి.

మార్షల్ తుఖాచవస్కీ మాజీ జారు సైన్యంలో అధికారి, విప్లవం తరువాత అతను ఎర్రసైన్యంలోకి వచ్చాడు. 1930లో 10% సైనికాధికారులు (దాదాపు 4,500 మంది) మాజీ జారు సైన్యాధికారులు. వారిలో చాలా మంది తమ బూర్జువా దృక్పధాన్ని వదలుకోలేదు. దాని కోసం పోరాడటానికి అవకాశం కోసం వేచియున్నారు. ప్రతిపక్షం తిరుగుబాటుకు సిద్ధమవటంతో వారికి ఆ అవకాశం వచ్చింది.

బోల్షివిక్కులు బలంగా ఉన్నారు. కానీ పౌర, సైనిక కుట్రదారులు బలమైన మిత్రులను సేకరించడానికి ప్రయత్నించారు. 1938లో తన బహిరంగ విచారణలో బుఖారిన్ చెప్పినదాని ప్రకారం ప్రతీఘాత విప్లవ తిరుగుబాటు విజయవంతమైన తరువాత ఉక్రెయిన్ తో సహా విస్తారమైన రష్యా భూభాగాలను నాజీ జర్మనీకి ధారాదత్తం చేసేటట్లు ట్రాట్స్కీయిస్ట్ ప్రతిపక్ష కూటమికి నాజీ జర్మనీకీ మధ్య ఒక ఒడంబడిక కుదిరింది. ప్రతీఘాత విప్లవ శక్తుల తిరుబాటుకు మద్దతు ఇచ్చేటందుకు హామీ ఇచ్చినందుకు నాజీ జర్మనీ కట్టిన ఖరీదు ఇది. ట్రాట్స్కీ నుండి ఈ విషయం గురించి ఆదేశాన్ని అందుకున్న రాడెక్, బుఖారిన్ కు ఈ సమాచారాన్ని అందించాడు. సోషలిస్టు సమాజానికి నాయకత్వం వహించడానికి, నిర్వహించడానికి, రక్షించడానికి ఎంపిక చేసిన ఈ కుట్రదారులందరూ వాస్తవానికి సోషలిజాన్ని నాశనం చెయ్యడానికి పనిచేస్తున్నారు. వీటన్నిటికన్నా, నాజీల ప్రమాదం నిరంతరం పెరుగుతున్న, నాజీ సైన్యాలు యూరపును మంటల్లోకి నెట్టి, సోవియట్ యూనియన్ ను ఆక్రమించడానికి సిద్ధమౌతున్న 1930లలో ఇదంతా జరిగిందన్న విషయాన్ని గుర్తించడం అవసరం.

బహిరంగ విచారణ తరువాత దేశ ద్రోహులుగా ప్రకటించి, కుట్రదారులకు మరణశిక్ష విధించారు. విధ్వంసానికి, టెర్రరిజానికి, అవినీతికి, హత్యాప్రయత్నానికి,

Edit with WPS Office

దేశంలో కొంత భాగాన్ని నాజీలకు అప్పగించడానికి సిద్ధపడిన, నేరస్తులుగా గుర్తించిన వారికి ఇంతకూ మించి మరేమీ ఆశించలేము. వీరిని అమాయక బాధితులు అని పిలవడం పూర్తిగా తప్పు.

## ఇంకెందరో దగాకోరులు

రాబర్ట్ కాంక్వెస్ట్ ద్వారా పాశ్చాత్య ప్రచారం ఎర్రసేనలో ప్రక్షాళన లను గురించి ఎలా అబద్ధాలను చెప్పిందో గమనించడం ఆసక్తికరమైనది. 1937లో ఎర్ర సేనలో 70,000మంది ఆఫీసర్లూ, రాజకీయ కమిస్సార్లూ ఉన్నారనీ వారిలో 50% (అంటే, 15,000 మంది ఆఫీసర్లు, 20,000 మంది కమిస్సార్లు)మందిని రాజకీయ పోలీసులు అరెస్టు చేసి కాల్చి చంపటమో లేదా జీవిత కాలం నిర్బంధ శ్రామిక శిబిరాలలో నిర్బంధించడమో చేశారని కాంక్వెస్ట్ తన పుస్తకం గొప్ప బీభత్సం (ద గ్రేట్ టెర్రర్)లో చెప్పాడు. అతని పుస్తకం అంతటిలో లాగానే కాంక్వెస్ట్ యొక్క ఈ ఆరోపణలో ఏ మాత్రమూ నిజం లేదు. చరిత్రకారుడు రీసె తన పుస్తకం "ఎర్ర సేనలో గొప్పప్రక్షాళన లు" లో ("రెడ్ ఆర్మీ అండ్ ద గ్రేట్ పర్జెస్ లో") 1937-38లలో ఎర్రసేనలో జరిగిన ప్రక్షాలనల అసలైన ప్రాముఖ్యతని తెలిపే వాస్తవాలను ఇచ్చాడు. ఎర్ర సేనలోనూ, వాయుసేనలోనూ ఉన్న నాయకత్వంలో ఉన్నవారి సంఖ్య అంటే ఆఫీసర్లూ, రాజకీయ కమిస్సార్లూ 1937లో 1, 44,000 కాగా 1939 నాటికి 2,82,300 కు పెరిగింది. 1937-38 ప్రక్షాళనలలో రాజకీయ కారణాలవలన 34,300 మంది ఆఫీసర్లనూ, రాజకీయ కమిస్సార్లనూ బహిష్కరించారు.ఏమైనప్పటికీ మే నెల 1940 నాటికి వీరిలో 11,596 మందికి పునరావాసం కల్పించి వారి పదవులు వారికిచ్చారు. దీనర్థం 1937-38 ప్రక్షాళనలలో 22,705 మంది ఆఫీసర్లూ, రాజకీయ కమిస్సార్లూ (దాదాపు 13,000 మంది సైనికాధికారులనూ, 4,700 వాయు సేన అధికారులనూ మరియు 5,000 మంది రాజకీయాధికారులనూ తొలగించారు. ఇది కాంక్వెస్ట్ ఆరోపించినట్లు 50% కాక మొత్తం ఆఫీసర్లు, కమిస్సార్లలో 7.7% మాత్రమే. ఈ 7.7% లో కొద్దిమందికి ద్రోహులుగా పరిగణించి శిక్షలు వేసారు, కానీ వీరిలో చాలా మంది సాధారణ పౌరజీవనంలోకి వచ్చినట్లు అందుబాటులో ఉన్న చారిత్రిక సమాచారం తెలుపుతున్నది.

ఒక చివరి ప్రశ్న. 1937-38 విచారణలు నిందితుల పట్ల న్యాయంగా ఉన్నాయా? ఉదాహరణకు రహస్య ప్రతిపక్షం కొరకు పని చేసిన అత్యున్నత పార్టీ కార్యకర్త బుఖారిన్ కేసునే మనం పరిశీలిద్దాం. ఆ సమయంలో మాస్కోలో అమెరికా దౌత్యాధికారిగా ఉన్న ప్రఖ్యాతి గాంచిన న్యాయవాది జోసెఫ్ డేవిస్ అనే ఆయన మొత్తం ఈ విచారణలకు హాజరయ్యాడు, అతను చెప్పిన దాని ప్రకారం బుఖారిన్ విచారణ కాలమంతా స్వేచ్ఛగా మాట్లాడాడు, ఎటువంటి అడ్డంకులు లేకుండా తన వాదనను బలంగా ముందు ఉంచాడు. విచారణ సమయంలో నేరారోపణకు గురైన నిందితులు వారిపై అభియోగాలలో మోపిన నేరాలలో దోషులని నిరూపితం అయ్యింది, చాలా తీవ్రమైన కుట్ర యొక్క ఉనికి నిరూపితమయ్యిందనే అభిప్రాయం, ఈ విచారణలకు హాజరైన దౌత్యవేత్తలలో ఉంది అని జోసెఫ్ డేవిస్ వాషింగ్టన్ కు వ్రాశాడు.

## చరిత్ర నుండి మనం తెలుసుకుందాం

దేనిపైనైతే వేలాదిగా అబద్ధాల వ్యాసాలూ, పుస్తకాలూ వ్రాశారో, వందలాది తప్పుడు అభిప్రాయాలను కలిగించే సినిమాలు తీశారో ఆ స్టాలిన్ కాలంలోని సోవియట్ శిక్షా వ్యవస్థపై చర్చ,ముఖ్యమైన పాఠాలను నేర్పుతుంది. బూర్జువా పత్రికలలో

Edit with WPS Office

సోషలిజాన్ని గురించి అల్లిన కథలు చాలా వరకు అబద్దాలని, వాస్తవాలు మరొకమారు రుజువు చేస్తున్నాయి. మితవాదులు తమ ఆధిపత్యంలో ఉన్న పత్రికలూ, రేడియోలూ, టీవీలూ ఉపయోగించి గందరగోళాన్ని సృష్టిస్తుంది, వాస్తవాన్ని వక్రీకరిస్తుంది, అబద్ధాలను నిజాలుగా చాలా మంది ప్రజలు నమ్మేటట్లు చేస్తుంది. చారిత్రిక అంశాల విషయానికి వస్తే ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది. మితవాదులు ప్రచారంలో పెట్టిన ఏ కొత్త కథ అయినా అది అబద్ధం కాదని నిరూపణ కాకపోతే అది అబద్ధమే. జాగ్రత్తగా పరిశీలించే ఈ విధానం న్యాయసమ్మతమే. వాస్తవమేమిటంటే రష్యన్ పరిశోధనల నివేదికలు తెలిసినప్పటికీ మితవాదులు గత 50సంవత్సారాలుగా చెబుతున్న అబద్దాలనే, అవి పూర్తిగా అబద్దాలని బహిరంగమైనప్పటికీ వాటినే తిరిగి చెబుతున్నారు. ఒక అబద్దాన్ని మరలా మరలా తిరిగి చెపితే దానినే నిజంగా స్వీకరిస్తారనే తమ చారిత్రిక వారసత్వాన్ని మితవాదులు కొనసాగిస్తున్నారు. పాశ్చాత్య దేశాలలో రష్యన్ పరిశోధనల నివేదికలను ప్రచురించిన తరువాత, పాత అబద్దాలనే ప్రజల దృష్టి లోకి కొత్త నిజాలుగా తీసుకురావటానికి వీలు కలిగించే విధంగా రష్యన్ పరిశోధనలనే ప్రశ్నిస్తూ అనేక పుస్తకాలు వివిధ దేశాలలో రావడం మొదలయ్యింది. ప్రతి పేజీలోనూ సోషలిజాన్ని గురించి, కమ్యూనిజాన్ని గురించి అబద్దాలతో నింపిన, ఆకర్షణీయంగా తీర్చి దిద్దినవి ఈ పుస్తకాలు.

ఈ తరం కమ్యూనిస్టులపై పోరాడటానికి ఈ మితవాదుల అబద్దాలను తిరిగి ప్రచారంలో పెడుతున్నారు. పెట్టుబడిదారీ విధానానికీ, నయా ఉదారవాదానికి ప్రత్యామ్నాయం కార్మికులకు కనపడకుండా చెయ్యడానికి ఈ అబద్దాలను మరలా చెపుతున్నారు. భవిష్యత్తులో ప్రత్యామ్నాయాన్ని అంటే సోషలిస్టు వ్యవస్థను అందించగల కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చేస్తున్న నీచమైన యుద్ధంలో భాగమే ఇదంతా.

సోషలిస్టు ప్రాపంచిక దృక్పధం ఉన్న ప్రతి ఒక్కరి మీదా ఇది ఒక బాధ్యతను ఉంచుతున్నది. బూర్జువా వర్గం చెబుతున్న అబద్దాలను ఎదుర్కొనడానికి కమ్యూనిస్టు వార్తాపత్రికలను కార్మికవర్గ ప్రామాణిక వార్తా పత్రికలుగా మలచవలసిన బాధ్యతను మనం చేపట్టాలి! భవిష్యత్తులో పునరుద్ధరించిన స్వశక్తితో మళ్ళీ తలెత్తే వర్గపోరులో ఇది నేటి ముఖ్యమైన కర్తవ్యం అనడంలో సందేహం లేదు.

మేరియో సౌశా
1998, జూన్ 15

*****

Edit with WPS Office

# Lies Concerning the History of the Soviet Union

By Mario Sousa

Member of the Communist Party Marxist-Leninist Revolutionaries,

Sweden KPML(r)

## From Hitler to Hearst, from Conquest to Solzhenitsyn

The history of the millions of people who were allegedly incarcerated and died in the labour camps of the Soviet Union and as a result of starvation during Stalin's time.

In this world we live in, who can avoid hearing the terrible stories of suspected death and murders in the gulag labour camps of the Soviet Union? Who can avoid the stories of the millions who starved to death and the millions of oppositionists executed in the Soviet Union during Stalin's time? In the capitalist world these stories are repeated over and over again in books, newspapers, on the radio and television, and in films, and the mythical numbers of millions of victims of socialism have increased by leaps and bounds in the last 50 years.

But where in fact do these stories, and these figures, come from? Who is behind all this?

And another question: what truth is there in these stories? And what information is lying in the archives of the Soviet Union, formerly secret but opened up to historical research by Gorbachev in 1989? The authors of the myths always said that all their tales of millions having died in Stalin's Soviet Union would be confirmed the day the archives were opened up. Is that what happened? Were they confirmed in fact?

The following article shows us where these stories of millions of deaths through hunger and in labour camps in Stalin's Soviet Union originated and who is behind them.

The present author, after studying the reports of the research which has been done in the archives of the Soviet Union, is able to provide information in the form of concrete data about the real number of prisoners, the years they spent in prison and the real number of those who died and of those who were condemned to death in Stalin's Soviet Union. The truth is quite different from the myth.

There is a direct historical link running from: Hitler to Hearst, to Conquest, to Solzhenitsyn. In 1933 political change took place in Germany that were to leave their mark on world history for decades to come. On 30 January Hitler became prime minister and a new form of government, involving violence and disregard of the law, began to take shape. In order to consolidate their grip on power the Nazis called fresh elections for the 5th of March, using all propaganda means within their grasp to secure victory. A week before the elections, on 27 February, the Nazis set fire to parliament and accused the communists of being responsible. In the elections that

Edit with WPS Office

followed, the Nazis secured 17.3 million votes and 288 deputies, about 48% of the electorate (in November they had secured 11.7 million votes and 196 deputies). Once the Communist Party was banned, the Nazis began to persecute the Social Democrats and the trade union movement, and the first concentration camps began to fill up with all those left-wing men and women. In the meantime, Hitler's power in parliament continued to grow, with the help of the right wing. On 24 March, Hitler caused a law to be passed by parliament which conferred on him absolute power to rule the country for 4 years without consulting parliament. From then on began the open persecution of the Jews, the first of whom began to enter the concentration camps where communists and left social-democrats were already being held. Hitler pressed ahead with his bid for absolute power, renouncing the 1918 international accords that had imposed restrictions on the arming and militarisation of Germany. Germany's re-armament took place at great speed. This was the situation in the international political arena when the myths concerning those dying in the Soviet Union began to be put together.

## The Ukraine as a German Territory

